ఈనాడు
వనపర్తి
మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు

జనవరి - 2018
4

పెనునిద్దురలో పురపాలికలు


వనపర్తి : టీచర్స్ కాలనీలో చెత్తాచెదారం


ఉమ్మడి జిల్లాలో నాలుగు పురపాలికలు, ఆరు నగర పంచాయతీలు ఉండగా.. పరిశుభ్రత విషయంలో వీటికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మార్కులను కేటాయించనుంది. ఈ మార్కుల ఆధారంగా జాతీయ, జోనల్, రాష్ట్రస్థాయిలో పట్టణాలకు ర్యాంకులను కేటాయిస్తారు. గతేడాది ఉమ్మడి జిల్లా పరిధిలో మహబూబ్‌నగర్ పురపాలికకు మాత్రమే స్వచ్ఛ సర్వేక్షణ్–2017లో చోటు లభించింది. జాతీయస్థాయిలో 500 నగరాలు, పట్టణాలను ఎంపికచేయగా.. అందులో పాలమూరు చోటు దక్కించుకొని 249 ర్యాంకుతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ కింద అన్ని పురపాలికలు, నగర పంచాయతీలను కేంద్రం ఎంపిక చేసింది. ఈ నెల 4వ తేదీ నుంచి ఏ సమయంలోనైనా కేంద్ర బృందం వచ్చి పట్టణాల్లోని పరిశుభ్రతను పరిశీలించనుంది.

- స్వచ్ఛ సర్వేక్షణ్ తనిఖీలకు గడువిక రెండు రోజులే
- మహబూబ్‌నగర్ మినహా.. మిగతా మరీ అధ్వానం

ఈనాడు డిజిటల్, వనపర్తి

కొత్త సంవత్సరం మొదలై స్వచ్ఛ సర్వేక్షణ్-2018కు గడువు సమీపిస్తున్నా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పురపాలికలు, నగర పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగానే ఉన్నాయి. ఒక్క మహబూబ్‌నగర్ మినహా మిగతా పురపాలికల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రచారం కూడా కరవైంది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు దీనిపై దృష్టి పెట్టడం లేదు. దీంతో దేశవ్యాప్తంగా సాగుతున్న స్వచ్ఛత ఉద్యమంలో పాలమూరు జిల్లాలు వెనుకబడే ప్రమాదం ఉంది. జనవరి 4వ తేదీ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. కేంద్రం

..మిగతా 3లో



పట్టణం	పట్టణ జనాభా	గృహాలు	మరుగుదొడ్లు
మహబూబ్‌నగర్	2,17,000	41,547	34,000
నారాయణపేట	41,533	8,798	7500
వనపర్తి	55,159	12,185	12,030
గద్వాల	75,230	11,650	10,000
బాదేపల్లి	32,593	9,226	9,200
నాగర్‌కర్నూలు	50,000	7,226	6,800
కల్వకుర్తి	36,000	6,780	6,780
అచ్చంపేట	29,425	6,300	6,300
కొల్లాపూర్	23,041	5,503	5,503
అయిజ	28,116	6,700	5,500




వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్ పార్కులో పేరుకుపోయిన చెత్త .. పాత పురపాలక సంఘం కార్యాలయం వద్ద చెత్త రిక్షాలు ఇలా..

రంగనాథుని సన్నిధిలో నవ్వాబ్ది


పెబ్బేరు : శ్రీరంగాపురం శ్రీరంగనాయకస్వామి ఆలయానికి నూతన సంవత్సరం సందర్భంగా తరలివచ్చిన భక్తులు

తెగ తాగేశారు!


7 లో..



రహదారి రక్తసిక్తం

11లో..

రైతు పథకాలకు శ్రీకారం

- తొలిరోజు విజయవంతంగా 24 గంటల విద్యుత్తు
- ఎరువుల అమ్మకాల్లో పీవోఎస్ యంత్రాలతో పాట్లు

ఈనాడు డిజిటల్, మహబూబ్‌నగర్

కొత్త సంవత్సరం మొదటిరోజు రైతులకు సంబంధించిన రెండు కొత్త పథకాలకు ఉమ్మడి జిల్లాలో శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పరిధిలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా.. ఎరువులకు ప్రభుత్వ రాయితీ పొందడానికి ఆధార్‌కార్డు తప్పనిసరి చేస్తూ పీవోఎస్ యంత్రాలతోనే ఎరువులు అమ్మాలని కేంద్రం నిర్ణయాలు తీసుకోవడంతో ఉమ్మడి జిల్లాలో ఈ రెండు పథకాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు జిల్లాల పరిధిలో మొత్తం 2.44 లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 82,300 కనెక్షన్లు ఉండగా.. సోమవారం అధికారులు నిరంతర విద్యుత్తును పంపిణీ చేశారు. దేవరకద్రలో మధ్యాహ్నం ఓ అరగంట పాటు సరఫరా నిలిచిపోయింది. మిగతా ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో విద్యుత్తును అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నిరంతర విద్యుత్తు నేపథ్యంలో భూగర్భజలాలు వృథా కాకుండా వ్యవసాయ మోటార్లకున్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని ప్రభుత్వం రైతులకు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. మొదటిరోజు ఆటోమేటిక్ స్టార్టర్లను ఎక్కడా తొలగించకపోయినా స్టార్టర్ల తొలగింపుపై రైతుల నుంచి సానుకూల స్పందనే వ్యక్తం అయ్యింది.

పీవోఎస్ యంత్రాలతో ఇబ్బందులు : జనవరి 1 నుంచి పీవోఎస్ యంత్రాల ద్వారానే ఎరువులను అమ్మాలని కేంద్రం నిర్ణయించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 196 మంది డీలర్లు ఉన్నారు. ఇందులో 166 మందికి పీవోఎస్ యంత్రాలను వ్యవసాయశాఖ అధికారులు అందించారు. చాలాచోట్ల పీవోఎస్ యంత్రాలు సక్రమంగా పనిచేయలేదు. దీంతో డీలర్లు, రైతులు ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా కొన్నిచోట్ల సిగ్నల్స్ అందకపోవడంతో సర్వర్లు పనిచేయలేదు. మరికొన్నిచోట్ల ఈ యంత్రాలు మొరాయించాయి. దీంతో డీలర్లు ఆందోళనకు గురయ్యారు. ఒక్క రైతు పీవోఎస్ యంత్రాల ద్వారా ఎరువులను కొనుగోలు చేయాలంటే సుమారు పావుగంటకు పైగానే సమయం వెచ్చించాల్సి వచ్చింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని మహబూబ్‌నగర్‌కు చెందిన పలువురు డీలర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఆధార్ కార్డులు లేకుండానే ఎరువుల దుకాణాలకు రావడంతో డీలర్లు వారికి విక్రయాలు జరపలేదు.

కానాయపల్లి నియంత్రికల మరమ్మతు కేంద్రం వద్ద ఇలా..



అక్రమ కనెక్షన్లతోనే అవస్థలు

జిల్లాలో మొత్తం వ్యవసాయ కనెక్షన్లు : 41,096
వ్యవసాయానికి అందుబాటులో ఉన్న 3 ఫేజ్ నియంత్రికలు : 9,100
విద్యుత్తు సిబ్బంది : 150 మంది

కొత్తకోట కథనం 3లో..

కొత్త వత్సరం.. ఆధ్యాత్మిక సౌరభం

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సోమవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రముఖ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తుల తాకిడి నెలకొనడంతో రద్దీగా మారాయి. యువత ఆలయాలకు స్నేహితులతో కలిసి రావడం కనిపించింది. ఈ సందర్భంగా సెల్ఫీలతో సందడి చేశారు.



కురుమూర్తిస్వామి వారి దర్శనంలో భక్తులు



కందూరు శ్రీరామలింగేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

అడ్డాకుల, న్యూస్‌టుడే : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కందూరు గ్రామంలోని చారిత్రక శ్రీరామలింగేశ్వర ఆలయంలో సోమవారం ఉదయం నుంచి భక్తులు రాక ప్రారంభమైంది. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ సిబ్బంది నర్సింహులు, శర్మ భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

చిన్నచింతకుంట : ప్రసిద్ధి చెందిన శ్రీకురుమూర్తిస్వామి దేవస్థానం సోమవారం భక్తులతో కళకళలాడింది. ఉమ్మడి జిల్లాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్త జనంతో దేవస్థానం కిక్కిరిసింది. శ్రీకురుమూర్తిస్వామి, లక్ష్మీదేవి, ఆంజనేయస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాలు రద్దీగా కనిపించాయి. ఉద్దాల మండపంలో స్వామి పాదుకలతో ఆశీర్వాదం తీసుకున్నారు.

బీచుపల్లి (ఇటిక్యాల) : పవిత్ర పుణ్యక్షేత్రమైన బీచుపల్లిలో సోమవారం భక్తులతో సందడి నెలకొంది. ఆంగ్ల నామ సంవత్సరం ప్రారంభం కావడం విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు కావడంతో స్వామి వారి దర్శనానికి బీచుపల్లికి తరలి రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మారుతీచార్యులు, సందీపాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయం బయట క్యూలైన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో పాటు కొత్త వాహనదారులు తమ వాహనాలకు పూజలు చేయించారు. కార్యక్రమంలో ఈవో రామన్‌గౌడ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



బీచుపల్లిలో సందడి

కొత్త సంవత్సరంలో మేలు జరగాలని ప్రార్థన



కొత్తకోట : కేకు కోస్తున్న మాజీ ఎమ్మెల్యే, తెదేపా నాయకుడు దయాకర్‌రెడ్డి

కొత్తకోట, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరంలో ప్రజలకు మేలు జరగాలని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోటలో పార్టీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని కేకు కోసి పంచారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినా ప్రజలు సంతోషంగా లేరని ఈ ఏడాదైనా సామాన్యులకు సంతోషం కలగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో తెలంగాణలో ప్రజల పక్షాన తెదేపా ఉద్యమాలకు శ్రీకారం చుట్టనుందని దయాకర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో కిషన్‌నాయక్, సుధ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ప్రేమదానం, గోకారయ్య, జనార్దన్, సత్యం యాదవ్, అమరేందర్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సుంకేసుల వద్ద సందర్శకుల సందడి

రాజోలి, న్యూస్‌టుడే : జోగులాంబ గద్వాల జిల్లాలోని మండలకేంద్రమైన రాజోలి శివారులోని సుంకేసుల జలాశయంపై సోమవారం సందర్శకుల సందడి నెలకొంది. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో సెలవు ఇవ్వడంతో.. తొలి రోజు సంతోషంగా గడిపేందుకు కర్నూలు పట్టణంతో పాటుగా, కర్నూలు జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రాజోలి, వడ్డేపల్లి మండలాల్లోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డ్యాం ఎగువ భాగంలో నదిలో నీటిని తిలకిస్తూ.. ఆహ్లాదంగా గడిపారు. దిగువన నదిలో స్నానాలు చేస్తూ.. కొందరు కుటుంబ సమేతంగా ఇసుకలో కూర్చొని విందులు ఆరగించారు. డ్యాం వద్ద కలిసిన వారికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ చిన్నా,పెద్ద సరదాగా గడపడం కనిపించింది.



డ్యాం వద్ద తిరుగాడుతున్న సందర్శకులు



కుడికాల్వ నుంచి విడుదలైన నీరు

చీరల వేలంతో రూ. 46వేల ఆదాయం

అలంపూర్, న్యూస్‌టుడే : అయిదో శక్తి పీఠమైన జోగులాంబ ఆలయ ఆవరణలో సోమవారం చీరల వేలం పాట నిర్వహించారు. 246 చీరలకు రూ. 46,360 ఆదాయం సమకూరినట్లు ఈవో గురురాజ తెలిపారు. సిబ్బంది శ్రీను, ప్రదీప్, కుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



చీరలను కొనుగోలు చేసేందుకు వచ్చిన భక్తులు

కోయిలసాగర్ నీటిమట్టం 27 అడుగులు

కోయిలసాగర్ (దేవరకద్ర గ్రామీణం), న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు కోయిలసాగర్‌లో సోమవారం సాయంత్రం నాటికి 27 అడుగుల వద్ద నీటినిల్వ ఉందని ప్రాజెక్టు ఈఈ భూపాల్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వ నుంచి నీటి విడుదలను కొనసాగుతోందన్నారు. కుడికాల్వ నుంచి 180 క్యూసెక్కుల నీరు, ఎడమకాల్వ నుంచి 90 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు విడుదల చేస్తున్నామన్నారు.

24 గంటల విద్యుత్తుపై భిన్నస్వరాలు



జూలకల్ శివారులో బావి నుంచి తోడుతున్న నీళ్లు

శాంతినగర్ , న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు మొదలుపెట్టిన 24 గంటల విద్యుత్తు సరఫరాపైన భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. వ్యవసాయానికి పూర్తిస్థాయిలో విద్యుత్తు ఇవ్వడం మంచి పరిణామమని కొందరు రైతులు అంటుండగా.. మరికొందరు ఇంత విద్యుత్తు వినియోగించుకునే పరిస్థితి లేదని అంటున్నారు. వ్యవసాయంలో ఎక్కువగా విద్యుత్తు వినియోగించేది బోర్లు, బావుల నుంచి నీటిని తోడేందుకే. ఉన్న బోర్లు, బావుల నుంచి ఎంతసేపు నీటిని తోడగలమనేదానిపై రైతుల్లో ఆందోళన లేకపోలేదు. డిసెంబరు 31దాకా విద్యుత్తు సరఫరా ఉదయం 4 గంటలు, రాత్రి 5 గంటలు ఇచ్చేవారు. దీనివల్ల కొంతవరకు బోర్లు, బావులు రీఛార్జి అయ్యేవి. ఇపుడు పరిస్థితి ఏ రకంగా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలోలాగా రాత్రిపూట పొలాలకు వెళ్లాల్సిన పని ఇపుడు ఉండదనే సంతోషం మాత్రం వారిలో కనిపిస్తోంది.



అయినా.. వాడుకోలేం : నాకు బోరు, బావి ఉన్నాయి. వాటిలో గతేడాది నీటి ఊట లేకుండాపోయింది. ఈ ఏడాది కొంతవరకు నీళ్లు వస్తున్నాయి. 24 గంటలు విద్యుత్తు ఇవ్వడం మంచిదే కానీ, నాలాంటి రైతులు వినియోగించుకునే పరిస్థితి లేదు. గతంలో ఉదయం, రాత్రి రెండు పూటలా పొలం దగ్గరే ఉండాల్సి వచ్చేది. ఎపుడు విద్యుత్తు వస్తుందో తెలిసేది కాదు. ఇపుడా పరిస్థితి ఉండదని అనుకొంటున్నాం. ఉదయం పూటే పంటలకు నీటితడులు అందించుకోవచ్చు.

– వెంకటేశ్వర్లు, జిల్లేడిదిన్నె



నదిలో నీళ్లుంటేనే ఉపయోగం : తుంగభద్ర నది నుంచి పైపులైను వేసుకున్నాం. దానితోపాటు బోరు, బావి ఉన్నాయి. కరెంటు విషయంలో ఆందోళన ఉండేది. 24 గంటల సరఫరా అంటున్నారు. ఎంతవరకు అందిస్తారనేది చూడాలి. పగటిపూట ఎక్కువ సమయం విద్యుత్తు ఇవ్వడం వల్ల రైతులకు ఇబ్బంది ఉండదు. నదిలో నీటినిల్వ ఉన్నంతకాలం మాకు ఈ విద్యుత్తు ఉపయోగపడుతుంది. మిగతా సమయాల్లో బోరు, బావుల్లో నీటి ఊటను బట్టి వాడుకోవాల్సి ఉంటుంది.

– తిమ్మప్ప, తుమ్మిళ్ల

అక్రమ కనెక్షన్లతోనే అవస్థలు



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

న్యూస్‌టుడే, కొత్తకోట

రైతులు ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సోమవారం నుంచి ప్రారంభం కావడంతో అన్నదాతల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో జిల్లాలో వ్యవసాయం పెరిగి రైతులకు మేలు జరుగుతుందా అన్నది అటుంచితే.. ఇకమీదట రాత్రివేళల్లో పంపుసెట్లు పెట్టేందుకు వెళ్లి మృత్యువాత పడే రైతులు ఉండరని చెప్పవచ్చు. వనపర్తి జిల్లాలో మొత్తం లక్షా 30 వేల పైచిలుకు ఎకరాలు రబీలో సాగవుతుండగా.. 60 శాతం రైతులు బోరుబావులపైనే ఆధారపడ్డారు. వీరిలో 40 శాతం ఆటోమేటిక్ స్టార్టర్లతో విద్యుత్తును వినియోగిస్తుండగా.. మిగిలిన రైతులు విద్యుత్తు కోసం రేయింబవళ్లు కాపలా కాస్తూ పంటపొలాల వద్దే ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో 7 నుంచి 9 గంటలకు వ్యవసాయ విద్యుత్తు సరఫరాను పెంచినపుడు కాలిపోతున్న నియంత్రికల సంఖ్య కూడా పెరిగిందని గణాంకాలు స్పష్టం చేశాయి. 25 కేవీ (కిలోవాట్స్) నియంత్రికకు నాలుగు పంపుసెట్లు, 63 కేవీకి పన్నెండు, 100 కేవీకి ఇరవై పంపుసెట్లు మాత్రమే ఉండాల్సి ఉండగా.. ప్రతి నియంత్రికకు అధనంగా పంపుసెట్లు ఏర్పాటు చేసుకోవడంతో అవి తరచూ కాలి బూడిదవుతున్నాయి. ఒక్కో నియంత్రికకు లెక్కకు మించి కనెక్షన్లు ఉండటంతో ఆ భారాన్ని అవి భరించలేకపోతున్నాయి. జిల్లాలో 4 వేల పైచిలుకు అక్రమ కనెక్షన్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే వనపర్తి జిల్లా కేంద్రంతోపాటు కొత్తకోట మండలం కానాయపల్లి వద్ద నియంత్రికల మరమ్మతు కేంద్రం ఉండగా అవి నిరంతరం పనిచేస్తూనే ఉన్నాయి. ఇప్పటికీ ఒక్కో కేంద్రంలో నెలకు 40 నుంచి 55 వరకు నియంత్రికలు మరమ్మతులకు వస్తున్నట్లు సిబ్బంది చెబుతున్నారు. ఇంత ఎక్కువ మొత్తంలో కాలిపోవడానికి తక్కువ విద్యుత్తు సరఫరా సమయంలో ఎక్కువమంది రైతులు దానిని వినియోగించుకొనేందుకు పోటీ పడటమే ప్రధాన కారణమని చెప్పవచ్చు. పంపుసెట్లకు ఆటో స్విచ్‌లు ఏర్పాటు చేయడం వల్ల అన్ని పంపుసెట్లు ఒకేసారి ఆరంభం కావడంతో నియంత్రికలపై భారం పడి తరచూ కాలిపోతున్నాయి. అక్రమ కనెక్షన్లను గుర్తించి వాటికి అదనపు నియంత్రికలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించాల్సి ఉంది. అలా చేస్తే నియంత్రికలు ఎక్కువగా కాలిపోయే పరిస్థితి ఉండదు.

వనపర్తి జిల్లాలో..

33 /11 కేవీ ఉప విద్యుత్తు కేంద్రాలు	49
132/33 కేవీ ఉపకేంద్రాలు	06
220/132 కేవీ ఉపకేంద్రాలు	03
400/220 కేవీ ఉపకేంద్రాలు	01



రైతులకు ఎంతో మేలు : నిరంతర విద్యుత్తు సరఫరా వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. పంట చివరిదశలో బోరుబావుల్లో నీరున్నా విద్యుత్తు సరఫరా లేని కారణంగా పంటను ఎండబెట్టుకోవలసి వచ్చేది. అక్కడే పడిగాపులు కాసేవాళ్లం. ఈ క్రమంలో ప్రమాదాలు కూడా జరిగేవి. ఇపుడా సమస్యలన్నీ తొలగిపోతాయి. రైతుల ఆందోళన తగ్గి దిగుబడి పెరుగుతుంది.

- హన్మంతురెడ్డి, రైతు సంఘం నాయకులు, కొత్తకోట

ఆటోస్టార్టర్లను తొలగించాలి : రైతులు వెంటనే ఆటోస్టార్టర్లను తొలగిస్తేనే ఉపయోగంగా ఉంటుంది. అవసరం ఉన్నప్పుడే పంపుసెట్లను ఉపయోగించడం వల్ల నీటిని ఆదా చేసుకోవచ్చు. నీటి యాజమాన్యాన్ని ఇక రైతులు అలవాటు చేసుకోవాల్సి ఉంది. ఆరుతడి పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. ఇప్పటికే యాసంగిలో సాగు పెరిగిన క్రమంలో పంటలు చివరిదశకు క్షేమంగా చేరుకుంటాయన్న భరోసా రైతుకు వచ్చింది. భూగర్భజలాలు పెరిగితే సాగు విస్తరణ పెరుగుతుంది.

- నూతన్‌కుమార్, జిల్లా సాంకేతిక వ్యవసాయ అధికారి, వనపర్తి

పెనునిద్దురలో పురపాలికలు

(మొదటిపేజీ తరవాయి) నుంచి ప్రత్యేక బృందాలు పురపాలికలు, నగర పంచాయతీలకు వచ్చి తనిఖీలు చేయనున్నాయి. ఇంటింటి చెత్త సేకరణ, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణాలు, మురికివాడలు, రహదారుల పరిశుభ్రతను కేంద్రం నుంచి వచ్చిన అధికారులు పరిశీలిస్తారు. దీంతోపాటు తడి, పొడి చెత్తను వేరు చేయడం, ఆస్పత్రులు, బస్టాండ్లు, హోటళ్లలో చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణను తెలుసుకుంటారు. వీటి ఆధారంగా కేంద్ర బృందం మార్కులు కేటాయిస్తుంది. ఉమ్మడి జిల్లాలో మహబూబ్‌నగర్ మినహా మిగతా ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రచారం కరవైంది. ప్రజలకు దీనిపై కనీసం అవగాహన కూడా లేదు. ఏ పట్టణంలో చూసినా ఎక్కడి వ్యర్థాలు అక్కడే దర్శనమిస్తున్నాయి. ఎక్కడ కూడా డంపింగ్ యార్డులు లేవు. వ్యర్థాలను పట్టణానికి దూరంగా పడేస్తున్నారు. విధిగా చెత్తను తరలించడం లేదు. ఆస్పత్రులు, బస్టాండ్లు, హోటళ్ల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉంటోంది. మహబూబ్‌నగర్, అయిజ, బాదేపల్లి, గద్వాల, కల్వకుర్తి తదితర పట్టణాల్లోనే తడి, పొడి వేరు చేసే చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఇవి కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు అందలేదు. మిగతా ప్రాంతాల్లో పంపిణీ ప్రక్రియనే ప్రారంభం కాలేదు. పట్టణ పౌరులు స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పరిశుభ్రతపై అందులో అడిగే ప్రశ్నలకు స్పందించాలి. మహబూబ్‌నగర్ పురపాలికలో మినహా ఎక్కడ కూడా మున్సిపల్ శాఖ అధికారులు దీనిపై ప్రచారం, అవగాహన కల్పించడం లేదు. మరో రెండు రోజుల్లో ఏ సమయంలోనైనా కేంద్ర బృందాలు రావడానికి ఆస్కారం ఉండటంతో ఇకనైనా పురపాలికల అధికారులు మేల్కొంటేనే ర్యాంకుల్లో పాలమూరు ముందు వరసలో నిలిచే అవకాశం ఉంటుంది.

దృష్టి సారించాల్సిన అంశాలు ఇలా..

పారిశుద్ధ్య సిబ్బంది విధిగా ప్రతిరోజు వ్యర్థాలను సేకరించాలి.

- తడి, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించాలి,
- డంపింగ్ యార్డులోని వ్యర్థాలను కంపోస్టు యార్డుకు పంపి, ప్రాసెసింగ్ చేయాలి.
- వాణిజ్య స్థావరాలైన బస్టాండ్లు, ఆస్పత్రులు, హోటళ్లు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ వ్యవస్థను సక్రమంగా ఉంచాలి.
- బహిరంగ మల, మూత్ర విసర్జనను పూర్తిగా నిర్మూలించాలి.
- ప్రజా మరుగుదొడ్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.
- మురికివాడలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- స్వచ్ఛత యాప్‌ను పట్టణవాసులు కనీసం 10 శాతం డౌన్‌లోడ్ చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలి.
- స్వచ్ఛ సర్వేక్షణ్‌పై పౌరులకు అవగాహన కల్పించాలి.

పురపాలికల్లో రోజుకు చెత్త సేకరణ ఇలా..

పురపాలికలు	చెత్త సేకరణ	డంపింగ్‌యార్డు
మహబూబ్‌నగర్	75 మె. టన్నులు	ఉంది
నారాయణపేట	18 మె. టన్నులు	లేదు
వనపర్తి	35 మె. టన్నులు	లేదు
గద్వాల	35 మె. టన్నులు	లేదు
నగర పంచాయతీలు		
బాదేపల్లి	14 మె. టన్నులు	లేదు
నాగర్‌కర్నూలు	10 మె. టన్నులు	లేదు
కల్వకుర్తి	5 మె. టన్నులు	లేదు
అచ్చంపేట	14 మె. టన్నులు	లేదు
కొల్లాపూర్	5 మె. టన్నులు	లేదు
అయిజ	2 మె. టన్నులు	లేదు

మార్కులు ఇలా..

మొత్తం మార్కులు 4,000. ఇందులో ఇంటింటా చెత్త సేకరణ, ఓడీఎఫ్ ప్రకటన, రోడ్ల పరిశుభ్రత, తడి, పొడి చెత్తను వేరుచేయడం : 1,400 మార్కులు

- మురికివాడలు, బస్టాండ్లు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు : 1,200 మార్కులు
- పట్టణ ప్రజల అభిప్రాయాలకు : 1,400 మార్కులు.

ప్రారంభమైన సుందరగిరి పరమేశ్వరస్వామి ఉత్సవాలు



ఆలయంలో భక్తులు

అప్పరాల(కొత్తకోట గ్రామీణం), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అప్పరాల సమీపంలో సుందరగిరి గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీసుందరగిరి పరమేశ్వరస్వామి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది మాఘ మాసంలో స్వామి వారి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పరమేశ్వరస్వామి, విజయ్ కుమార్ తెలిపారు. ఉదయం భక్తులు స్వామి వారిని దర్శించుకొని పంచామృతాభిషేకాలు, అర్చనలు జరిపించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. జాతర కోసం గుడారాలు, మాంసం దుకాణాలు వెలిశాయి. రెండురోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి.

నేడు 5కె పరుగు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పూలే ఆశయసాధన కోసం మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు 5కె పరుగు నిర్వహిస్తున్నట్లు పీయూ వైస్ కళాశాల ప్రిన్సిపల్ డా. కుమారస్వామి, ఐకాస వ్యవస్థాపక ఛైర్మన్ ప్రకాశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాముడు, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, పీయూ అధ్యక్షుడు ఆంజనేయులు, జీవీఎస్ పీయూ అధ్యక్షుడు సురేశ్ తెలిపారు. ఈ నెల 3న పీయూలో నిర్వహించే మహనీయుల ఆశయ సదస్సు సన్నాహక కార్యక్రమంలో భాగంగా సోమవారం జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలే, అంబేడ్కర్‌లకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పూలే దంపతుల త్యాగాలను, వారు విద్యాభివృద్ధికి చేసిన కార్యక్రమాలను సదస్సు ద్వారా విద్యార్థులకు వివరిస్తామని చెప్పారు.

కస్తూర్బాలో కొత్త మెనూ అమలు



సాధారణ భోజనం చేస్తు న్న పెబ్బేరు కస్తూర్బా విద్యార్థులు (పాత)

పెబ్బేరు, న్యూస్‌టుడే : ఇన్నాళ్లు కనీసం నెలకు ఓ సారైనా మటన్ కాని చికన్ భోజనం కాని లేక కస్తూర్బా బాలికలు సాధారణ భోజనంతో కాలం గడిపారు. ఇక సోమవారం నుంచి సాధారణ భోజనానికి స్వస్తి పలికారు. కస్తూర్బా పాఠశాల భోజనంలో చాలా మార్పులు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. సోమవారం నుంచి కొత్త మెనూ అమలు చేయాలని పేర్కొంది. ఇక నుంచి నెలలో 1, 3, 5 ఆదివారాల్లో చికన్, 2, 4 ఆదివారాల్లో మటన్ కర్రీ, బిర్యానీ పెట్టాలని తెలిపింది. ఇది కూడ 100 గ్రాముల చికెన్, 40 గ్రాముల మటన్ పెట్టాలని అంతేగాక రోజూ రెండు గ్రాముల నెయ్యితో పాటు నెలలో మొదటి వారంలో గులాబ్‌జాం, రెండో వారంలో సేమియా, మూడోవారం రవ్వ పాయసం, నాలుగో వారం పండ్లతో పాటు రోజు ఉదయం అల్పహారంతో పండ్లు అందించాలని కొత్త మెనూలో పేర్కొంది. కొత్త మెనూ జనవరి ఒకటో తేదీ నుంచి అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు ఆయా కస్తూర్బా పాఠశాలల ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలో దాదాపు 2400 మంది బాలికలకు మంసాహారం అందనుంది.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	96–00	96–00
రిటైల్	111–00	116–00
డ్రెస్డ్	155–00	168–00
స్కిన్‌లెస్	183–00	197–00

దేవరకద్ర

నేడు గ్రామసభ

దేవరకద్ర, న్యూస్‌టుడే : దేవరకద్ర పంచాయతీ ఆవరణలో గ్రామసభను నిర్వహించనున్నట్లు పంచాయతీ ఈవో సుదర్శన్ తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవుతుందని పంచాయతీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు పాల్గొని గ్రామాభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చి సహకరించాలని కోరారు.

ఫ్లెక్సీల తొలగింపుపై పోలీసులకు ఫిర్యాదు

దేవరకద్ర, న్యూస్‌టుడే: దేవరకద్ర మండలంలోని డోకూర్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పార్టీ మండలాధ్యక్షుడు కుర్వరాందాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన ఎస్సై అశోక్‌కుమార్ విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్యల చింత.. వారాంతపు సంత

- ఆదాయమున్నా.. వసతులు సున్నా
- రహదారి పక్కనే విక్రయాలు
- రద్దీతో తప్పని అవస్థలు



దేవరకద్ర : రహదారి పక్కనే కూరగాయల సంత ఇలా..

న్యూస్‌టుడే, దేవరకద్ర గ్రామీణం

గ్రామాల్లోని సామాన్య ప్రజలు సమీప పట్టణంలో నిర్వహించే వారాంతపు సంతకు హాజరై తమకు కావాల్సిన సరకులు, వస్తువులు, సామగ్రి కొనుగోలు చేసుకుంటారు. సంతలో తాజా కూరగాయలతో పాటు, నిత్య వసరాలు, వ్యవసాయ పనిముట్లు వంటివి తక్కువ ధరకు అందుబాటులో ఉండటంతో గ్రామీణులు కొనుగోలుకు ఆసక్తి చూపుతారు. ప్రతి బుధవారం మండల కేంద్రంలో నిర్వహించే వార సంతలో ప్రజలకు కనీస వసతులు లేక కొనుగోలుదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీకి ఆదాయం వస్తున్నా.. వసతులను కల్పించటంతో అధికార యంత్రంగం విఫలమవుతున్నారు.

ప్రతి బుధవారం తప్పని ఇబ్బంది.. : దేవరకద్ర మండల కేంద్రంలో వారంలో ఒక రోజు నిర్వహించే పశువుల, కూరగాయల సంతకు జిల్లాలో ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి బుధవారం జరిగే సంతకు మరికల్, చిన్నచింతకుంట, కోయిలకొండ మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు వేల సంఖ్యలో వార సంతకు వస్తుంటారు. వారానికి సరిపడా కూరగాయలు, ఇతర వస్తువులను కొనుగోలు చేస్తారు. సంతలో కూరగాయల విక్రయానికి వివిధ ప్రాంతాల మహిళలు కూడా వస్తుంటారు. దీంతో కొనుగోలు దారులు, వ్యాపారులు క్రయవిక్రయాలతో లబ్ధి పొందుతున్నారు.

రహదారి పక్కనే సతమతం

దేవరకద్ర పట్టనంలో వార సంతను మహబుబ్‌గనగర్ - రాయచూర్ జాతీయ రహదారి పక్కనే నిర్వహిస్తుండటంతో వాహనదారులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంత నిర్వహించే ప్రదేశానికి సమీపంలోనే రైల్వేగేటు ఉండటంతో 15 నిమిషాలకు ఒకసారి రైల్వేగేటు పడటంతో సంతఏర్పాటు చేసుకున్న రహదారిపై భారీ వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోవటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రహదారి పక్కనే సంతను నిర్వహించటంతో వ్యాపార సముదాయాల్లో దుమ్ము, ధూళి వచ్చి చేరటంతో వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు సంతలో కొనుగోలుదారులు, వ్యాపారులకు కనీస వసతులు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సంతలో కనీస వసతులను కల్పించాలని కోరుతున్నారు.



రాయచూర్- మహబూబ్‌నగర్ దారిని ఆనుకొని పశువుల సంత



రద్దీని క్రమబద్ధీకరిస్తాం... : సంతను రహదారి పక్కనే నిర్వహించటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. రైల్వేగేటు పడటంతో వాహనాలు బారులు తీరుతున్నాయి. రాకపోకలు, రద్దీని నియంత్రించేందుకు సంత పరిసరాల్లో పోలీసు సిబ్బంది సంఖ్యను పెంచుతాం. గ్రామాల ప్రజలు కూడా సహకరించాలి.

– అశోక్‌కుమార్, ఎస్సై దేవరకద్ర



వసతులు కల్పిస్తాం.. : వారాంతపు సంతకు వచ్చే కొనుగోలుదారులకు, వ్యాపారులకు వసతులను కల్పించే చర్యలు తీసుకుంటాం. సంత పరిసరాల్లో తాగునీటిని ఏర్పాటు చేస్తాం. సంతకు వచ్చే వారి ఇబ్బందులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతాం.

– సుదర్శన్ ఈవో దేవరకద్ర



నారుమడిని సిద్ధం చేస్తున్న కూలీలు

జోరుందుకున్న వరినాట్లు

దేవరకద్ర గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలోని మధ్యతర హాసాగునీటి ప్రాజెక్టు కోయిలసాగర్ నుంచి ఆయకట్టుకు యాసంగిలో నీటిని విడుదల చేయటంతో మండలంలోని కోయిలసాగర్, చిన్నరాజమూర్, నాగారం, పెద్దరాజమూర్, బస్వాపూర్, నార్లొనికుంట్ల, బల్సుపల్లి గ్రామాల్లో రైతులు సాగు పనులు ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో పంటపొలాలను సిద్ధం చేస్తుండటంతో నాట్లు జోరందుకున్నాయి. పంటపొలాల్లో వరినాళ్లను వేసేందుకు కూలీల కొరత నెలకొనటంతో ఇతర గ్రామాల నుంచి కూలీలను తీసుకువచ్చి వ్యవసాయ పనులు చేయిస్తున్నారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం



విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

కౌకుంట్ల (దేవరకద్ర గ్రామీణం), న్యూస్‌టుడే : క్రీడల్లో యువత గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని హెర్మోన్ ఎంబీ చర్చి పాస్టర్ దయాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కిషన్‌రావు సూచించారు. సోమవారం మండలంలోని కౌకుంట్లలో షాలోమ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువత కష్టపడి చదవటంతో పాటు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలన్నారు. ప్రీమియర్ లీగ్‌లో బాబు జట్టు విజేతగా నిలవగా, రాజు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బైబిల్ క్విజ్ విజేత సాత్విక, రెండో బహుమతి సబిత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఛైర్మన్ రాజు, పాస్టర్ మనోహర్, ప్రధానకార్యదర్శి జీవరత్నం, కోశాధికారి రాజన్న తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లో కేకు కోస్తున్న జడ్పీటీసీ చంద్రమౌళి

జడ్పీటీసీ సభ్యుడి జన్మదిన వేడుకలు

భూత్పూర్, : భూత్పూర్ జడ్పీటీసీ రాచూరి చంద్రమౌళి జన్మదిన వేడుకలు తెరాస కార్యకర్తల సమక్షంలో సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కేకుకోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెరాస నాయకులు శాలువా, పూలమాలతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెరాస మండలాధ్యక్షుడు బస్వరాజుగౌడ్, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీటీసీ రమేష్‌చందర్, నారాయణ గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆల

భూత్పూర్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సోమవారం ముఖ్యమంత్రిని కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు.



కేసీఆర్‌కు నమస్కరిస్తున్న ఆల

అనాథాశ్రమంలో పోలీసుల వేడుకలు



అనాథలకు కేకు పంచుతున్న ఎస్సై

అడ్డాకుల, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కందూరు స్టేజీ సమీపంలో వెలిసిన సాయిబాబా ఆలయం సమీపంలోని శ్రీసాయి మణికంఠ అనాథాశ్రమంలో అడ్డాకుల పోలీసులు కేకు కోసి పంచారు. ఎస్సై మధుసూదన్ ఆశ్రమంలోని వృద్ధ మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ అమర్‌నాథ్, మహిళలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతోనే

అడ్డాకుల : తిమ్మాయిపల్లి గ్రామానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చొరవతోనే బీటీరోడ్డు మంజూరైందని మండల తెరాస నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెరాస నేతలు సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు నాగార్జునరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులున్నారు.

కేసీఆర్ పాలనలో మాటలే ఎక్కువ

కొత్తకోట, న్యూస్‌టుడే : రాష్ట్రంలో తెరాస పాలన ప్రగల్భాలతో సాగుతున్నదే తప్ప ప్రజలకు ఉపయోగం లేదని ఆలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం కొత్తకోటలో పీసీసీ సభ్యుడు విశ్వేశ్వర్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాలుగేళ్లలో కేసీఆర్ గొప్పలు చెప్పుకోవడంతోనే సరిపెట్టుకున్నారన్నారు. బంగారు తెలంగాణ బదులు తనకుటుంబాన్ని బంగారు కుటుంబం చేసుకోవడంతో సఫలమయ్యారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో నెలకొన్న వివాదం చిన్నదేనని సముద్రం వంటి పెద్ద పార్టీలో ఇవన్నీ సహజంగానే ఉంటాయని ఎన్నికల నాటికి అవి సద్దుమనుగుతాయని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు పీజేబాబు, జిల్లా నాయకులు బోయజ్, కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఉమమహేశ్వర్‌రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంపత్‌కుమార్

3న కంటి వైద్య శిబిరం

చిన్నచింతకుంట, న్యూస్‌టుడే : జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నేత్రధికారి కొట్రా బాలాజీ తెలిపారు. చిన్నచింతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించనున్న శిబిరానికి ఆధార్‌కార్డుతో రావాలని ఆయన కోరారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సోమవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో)



దేవరకద్ర, న్యూస్‌టుడే : టమాట - రూ. 08, పచ్చిమిర్చి - రూ. 40, ఆలుగడ్డ- రూ. 20, వంకాయలు-రూ. 20, క్యారెట్ - రూ. 60, దొండ - రూ. 40, బీరకాయ - రూ. 40, కాప్సికం - రూ. 50. బెండకాయ- రూ. 40, క్యాబేజీ - రూ. 40, చిక్కుడు - రూ. 50

తెరపై ఈనాడు



దేవరకద్ర, న్యూస్‌టుడే : దేవరకద్ర : రాఘవేంద్ర - ఎంసీఏ, కొత్తకోట : శ్రీభవాని - ఒక్క క్షణం, శ్రీదేవి - 2 కంట్రీస్, పరమేశ్వరి - ఎంసీఏ

సగర సంఘం కాలమానిని ఆవిష్కరణ

నిజాలాపూర్ (మూసాపేట), న్యూస్‌టుడే : నిజాలాపూర్‌లో సగర సంఘం నూతన సంవత్సర కాలమానిని తెరాస మండలాధ్యక్షుడు, సర్పంచి ఇంద్రయ్యాసాగర్ ఆవిష్కరించారు. సగరుల సంక్షేమాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంఘం నాయకులు భీమయ్యాసాగర్, మన్నెంకొండ, రాంచందర్, భీమన్న, రవిసాగర్, మోత్కన్న, రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దేవరకద్ర





కానాయపల్లి ఆలయంలో భక్తులు



ఆలయంలో బారులు తీరిన భక్తులు



లక్ష్మిపల్లిలో..

కిటకిటలాడిన ఆలయాలు

అమిస్తాపూర్(భూత్పూర్), న్యూస్‌టుడే : అమిస్తాపూర్‌లోని సాయిబాబా దేవాలయంలో కొత్త సంవత్సరం సందర్భంగా పూజలు నిర్వహించారు. కొత్త ఏడాది అంతా మంచే జరగాలని భక్తులు బాబాను దర్శించుకొని పూజలు చేశారు. పాలమూరు పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. భక్తులకు సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేయగా, భూత్పూర్ ఎస్ఐ శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



దేవరకద్ర : ఈశ్వర వీరప్పయ్య ఆలయంలో



అమిస్తాపూర్ సాయిబాబా ఆలయంలో భక్తుల బారులు

పోటెత్తిన ఆలయాలు

లక్ష్మిపల్లి(దేవరకద్ర గ్రామీణం) : నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండలంలోని లక్ష్మిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గాదేవి దివ్యక్షేత్రం, చిన్నరాజమూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలు సోమవారం భక్తులతో కళకళలాడాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు, వేదపండితులు అభిషేకాలు, అలంకరణ వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయధర్మకర్త మొసలి ప్రతాప్‌రెడ్డి, ఈవో ప్రసాద్, భక్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కల్యాణం

కొత్తకోట గ్రామీణం : మండలంలోని శ్రీకోటిలింగేశ్వరస్వామి దత్త దేవస్థానంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా శివపార్వతుల కల్యాణాన్ని అర్చకులు కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, అర్చనలు జరిపించినట్లు అర్చకులు జగదీష్, అనిల్, అయ్యప్ప తెలిపారు. 11 గంటలకు శివపార్వతుల కల్యాణం, ఉమామహేశ్వరస్వామి వ్రతాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు శేఖరయ్య తెలిపారు.

కొత్తకోట గ్రామీణం : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. మధ్యాహ్నం వరకు ఆలయాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దేవరకద్ర : ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని మహిళలు, యువతీయువకులు ఈశ్వరవీరప్పఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం భక్తులతో కిటకటలాడింది. ఆలయ ఆవరణలో భక్తలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, అర్చకులు నాగరాజు, నాగభూషణం, సూరిబాబు, ఎం. సాయిలు, నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెరాస పాలనలో విద్యుతు అంతరాయానికి చెక్

దేవరకద్ర, న్యూస్‌టుడే : పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అన్నదాతలకు నిరంతర విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించి, అంతరాయాన్ని శాశ్వతంగా తొలగించిన ఘనత దేశంలోనే తెరాస ప్రభుత్వానికి దక్కుతుందని రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు కొండారెడ్డి అన్నారు. సోమవారం దేవరకద్ర మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయనికి నిరంతరం విద్యుత్తు సరఫరా కల్పించడంపై చర్చించారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొండారెడ్డి రైతులను, నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జట్టి నరసింహరెడ్డి, తెరాస మండల అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్, పారుఖ్‌అలీ, శ్రీనివాస్‌రెడ్డి, కుర్వశ్రీను, పాల్గొన్నారు.

కొన్నూర్ (మదనాపురం) : తెలంగాణ రాష్ట్రంలో నిరంతర విద్యుత్తు సరఫరా చేయడం హర్షనీయమని గ్రామస్థులు, తెరాస కార్యకర్తలు వివిధ గ్రామాల్లో సంబరాలు నిర్వహించారు. తిర్మలాయపల్లి, దంతనూర్, కొన్నూర్, నర్సింగాపూర్, అజ్జకొల్లు, గ్రామాల్లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు జయంతమ్మ మాట్లాడుతూ.. నిరంతర విద్యుత్తు సరఫరా చేయడంతో రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కృష్ణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవర్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, రామన్ గౌడు,ప్రవీణ్ రెడ్డి, కొండన్న, రాజు పాల్గొన్నారు.

మదనాపురం : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో మండల రైతు సమన్వయకర్త హన్‌మాన్ రావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచి భాగ్యమ్మ, ఎంపీటీసీ సభ్యులు వెంకటే్ నారయణ, సత్యం, చాంద్‌పాషా, రవీందర్ రెడ్డి, శంకర్ యాదవ్, పాల్గొన్నారు.

తెలంగాణలో వ్యవసాయమే పండుగ

భూత్పూర్, న్యూస్‌టుడే : తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా మిగిలిపోతారని జడ్పీటీసీ చంద్రమౌళి, తెరాస మండలాధ్యక్షుడు బస్వరాజుగౌడ్ అన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాను



ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కార్యకర్తలు

పురస్కరించుకొని తెరాస ఆధ్వర్యంలో సోమవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాయితీ ఎరువులు, పరికరాలు, విత్తనాలు, సాగునీరు, నిరంతర ఉచిత విద్యుత్, పంట పెట్టుబడి, మద్దతుధర కల్పిస్తూ రైతు శ్రేయస్సు కోసం నిరంతరం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మత్స్యసహకార సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, నారాయణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, రమేష్ చందర్, చెన్నమ్మ, కార్యకర్తలు ఉన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

కొత్తకోట, న్యూస్‌టుడే : రైతులకు నిరంతర విద్యుత్తును సరఫరా చేయడాన్ని హర్షిస్తూ కొత్తకోటలో తెరాస కార్యకర్తలు ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సోమవారం ఉదయం కొత్తకోట తెలంగాణ శిబిరం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతు విభాగం



మూసాపేట : ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి రైతు సంక్షేమానికి చేపడుతున్న పథకాలు వ్యవసాయానికి ఊతమిస్తాయని రైతు నాయకులు మొద్దుబాబు, కొండారెడ్డి, హన్‌మాన్‌మాన్‌రావు తదితరులు పేర్కొన్నారు. యాసంగిలో పంటల్ని కాపాడేందుకు ముందస్తుగా తీసుకున్న చర్యలతోసాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు. సర్పంచి చెన్నకేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బాబురెడ్డి, తెరాస నాయకులు వామన్‌గౌడ్, కోట్ల జగన్, గుంతమల్లేష్, మిసేక్, రాములుయాదవ్, కృష్ణయ్య, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో..

మూసాపేట : మండలంలోని తిమ్మాపూర్‌కు బీటీ రోడ్డు మంజూరు కావడం పట్ల తెరాస మండల నాయకులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పోల్కంపల్లి రోడ్డు నుంచి తిమ్మాపూర్ గ్రామం వరకు రూ. కోటి యాభై లక్షలతో బీటీ రోడ్డు మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి చొరవతో యాభై ఏళ్ల కల సాకారమైందన్నారు. తెరాస మండలాధ్యక్షుడు ఇంద్రయ్యాసాగర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శివరాములు, ప్రతాప్‌రెడ్డి, సత్తార్, బాలకిష్టయ్య, బాలయ్య, ఆంజనేయులు, మహిమూద్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థినులు

భూత్పూర్ : మండలంలో నూతన సంవత్సర -2018 వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భూత్పూర్‌లోని రామలింగేశ్వరాలయం, అమిస్తాపూర్ సాక్షి గణపతి దేవాలయం, పోతులమడుగు వేణుగోపాలస్వామి, తాటికొండ వీరభద్రస్వామి, శేర్‌పల్లి(బీ) సాయిబాబా ఆలయంలో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.

కొత్తకోట గ్రామీణం : మండలంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో సోమవారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేకులను కోసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

దోకూర్ (దేవరకద్ర గ్రామీణం) : ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకొని మండలంలోని దోకూర్ గ్రామానికి సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్, కస్తూర్బా పాఠశాలల జిల్లా అధికారి అస్రాఖాద్రీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వినిత, కమల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి స్వయంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి పావని, ఉపాధ్యాయులు రుక్మిణీబాయి తదితరులు పాల్గొన్నారు.



అమడబాకుల : కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ..

అజ్జకొల్లు (మదనాపురం) : మండల పరిధిలోని అజ్జకొల్లు గ్రామంలో బెతస్థ చర్చి ఆవరణలో పాస్టర్ సుందరం ఆధ్వర్యంలో ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను నిర్వహించారు. సర్పంచి విజేందర్ రెడ్డి హాజయ్యారు.

అసైన్డ్‌కు రెక్కలు.. బట్టబయలు

- చేతులు మారిన భూముల వివరాలు వెలుగులోకి
- అసైన్డ్‌కు కొత్త నిబంధనలు జారీ


పెద్దకొత్తపల్లి మండలంలో భూ ప్రక్షాళనను నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

దశాబ్దాలుగా నలుగుతున్న భూముల సమస్యలు, రెవెన్యూ దస్త్రాల్లో మార్పులు, చేర్పులకు చేపట్టిన భూ ప్రక్షాళనతో అసైన్డ్ భూములకు రెక్కలు వస్తున్నాయి. ప్రభుత్వం పంపిణీ చేసిన ఇలాంటి భూములను కొనుగోలు చేసిన వివరాలు వెలుగులోకి వస్తుండగా.. మరికొన్ని చోట్ల కొనుగోలు చేసిన వాటికి పట్టాలు తెచ్చుకొనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నెల 25 నాటికి భూ ప్రక్షాళన పూరయితే.. అసైన్డ్ తరహా ఏయే భూములు ఎంతెంత ఉన్నాయో లెక్కలు తేలుతాయి.

న్యూస్‌టుడే, పెద్దకొత్తపల్లి

జిల్లాలోని వివిధ మండలాల్లో అసైన్డ్ భూములను భారీగానే గుర్తిస్తున్నారు. పలు చోట్ల గతంలో పట్టాలు పొందినట్లు ధ్రువీకరిస్తున్నా.. వీటితోపాటు చాలా వరకు ఆక్రమించుకుని అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్నారు. ప్రస్తుతం మండలాల్లో ఇవి కూడా వెలుగులోకి వస్తున్నాయి. రెవెన్యూ అధికారులు ప్రక్షాళన పటిష్ఠంగా చేయకపోతే మాత్రం అసైన్డ్ భూములకు ప్రక్షాళన పుణ్యమాని పట్టాలు పొందే అవకాశం ఉంది. ఒక్క పెద్దకొత్తపల్లి మండలంలోనే ఇలా దాదాపు 500 ఎకరాలకు పైగా భూములను గుర్తించారు. తిర్నాంపల్లి శివారులో 55 సర్వే నంబరులో అసైన్డ్ భూములు వందల ఎకరాలు పక్కదారి పట్టాయని గతంలోనే జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ గ్రామంలో 30 ఏళ్ల కిందట 30 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు. వీటికి తోడు ప్రస్తుతం మరో 20 మంది రైతులకు అసైన్డ్ భూములు ఇచ్చినట్లు పట్టాలు సృష్టించారు. ప్రస్తుతం ఇవి వెలుగులోకి వస్తున్నాయి. ఇదే మండలంలోని కొత్తపేట శివారులో సర్వే నంబర్లు 176, 177లో వందల ఎకరాల అసైన్డ్ భూములున్నాయి. వీటిలో దాదాపు 170 ఎకరాల మేర పక్కదారి పట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ రెండు గ్రామాల్లోనే అధికంగా అసైన్డ్ భూముల అవకతవకలు ఉన్నట్లు గుర్తించిన జిల్లా అధికారులు ప్రక్షాళన కార్యక్రమానికి ఇతర ప్రాంతాల రెవెన్యూ అధికారులను నియమించారు. కల్వకోలులో మాత్రం ప్రత్యేకంగా నియమించిన అధికారి విధుల్లో చేరకోపోవడంతో స్థానిక తహశీల్దార్ ఆధ్వర్యంలోనే ప్రక్షాళన కొనసాగిస్తున్నారు. కొల్లాపూర్, కల్వకుర్తి, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ తదితర మండలాల్లో అసైన్డ్ వ్యవహారం నడుస్తోంది. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తే అసైన్డ్ భూములు పక్కదారి పట్టకుండా చెక్‌పెట్టే అవకాశం ఉంది.

- లబ్ధిదారుల నుంచి భూములు కొనుగోలు చేసినవారు నిరుపేదలై ఉండాలి.
- కొనుగోలు చేసిన భూమిలో 5 ఎకరాలలోపు మెట్ట, 2 ఎకరాలలోపు సాగు యోగ్యమై ఉండాలి.
- విక్రయించిన లబ్ధిదారులు తాము ఫలానా వ్యక్తికి అమ్మినట్లు కమిటీకి స్పష్టంగా ధ్రువీకరించాలి.
- 2007కు ముందు కొనుగోలు చేసి ఉండాలి.
- క్రయ విక్రయాలకు సంబంధించి పక్కా ఆధారాలు చూపాలి.

అసైన్డ్ భూములకు కొత్త నిబంధనలు ఇలా.. : అసైన్డ్ భూములు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం తాజాగా కొత్త నిబంధనలు అమలులోకి తెస్తోంది. వీటి ప్రకారం అసైన్డ్ భూములు కొన్నవారు నిరుపేదలు అయితేనే పట్టాకు అర్హులవుతారు. మండల స్థాయిలో ఎంపికకు కమిటీలు ఏర్పాటు చేస్తారు. దీనికి అవసరమైన నిబంధనలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. చేతులు మారిన అసైన్డ్ భూములు నిరుపేదల చేతుల్లో ఉంటే తిరిగి వారికి రీఅసైన్డ్ చేసేలా నిర్ణయం తీసుకొన్నారు. నిరుపేదలకు భరోసా కల్పించే విధంగా గతంలోని ప్రభుత్వాలు జిల్లాలో వేల ఎకరాల మేర భూములను పంపిణీ చేసి పట్టాలిచ్చాయి. వాటిలో కొన్ని భూములు అనర్హులకు కట్టబెట్టడం, పలువురు లబ్ధిదారులు తమకు ఇచ్చిన భూమిని అమ్ముకోవడం చేశారు.

కమిటీ నిర్ణయంతో...: మండల స్థాయిలో ఏర్పడబోయే అసైన్డ్ కమిటీ అసైన్డ్ భూములకు సంబంధించి నిర్ణయం తీసుకుంటుంది. ఎమ్మెల్యే సమక్షంలో పనిచేసే ఈ కమిటీ చేతులు మారిన అసైన్డ్ భూములను గుర్తించి, అర్హులకు అందజేయనుంది. అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. మరో వారంలో అసైన్డ్ భూములను ప్రత్యేకంగా పరిశీలన చేసే అవకాశం ఉంది.

ప్రక్షాళన పూర్తి అయితే లెక్కలు తేలుతాయి...: జిల్లాలో భూ ప్రక్షాళన దాదాపు పూర్తి కావచ్చింది. ఇది పూర్తి అయితేనే అసైన్డ్ భూములకు సంబంధించి లెక్కలు తేలుతాయి. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

- మధుసూదన్‌నాయక్, డీఆర్‌వో, నాగర్‌కర్నూలు

నాగర్‌కర్నూలు జిల్లాలో భూప్రక్షాళన ఇలా..

ప్రక్షాళన పూర్తయిన గ్రామాలు :	సర్వే నంబర్లు :	పరిశీలించినవి :	పరిష్కరించినవి :	వివాదంగా ఉన్న సర్వే నంబర్లు :	మొత్తం భూమి :	వివాదం లేని భూమి :
353	8,15,819	8,07,529	5,71,908	95,160	11,27,783 ఎకరాలు	7,85,123 ఎకరాలు

70 ఏళ్లలో లేని అభివృద్ధి మూడేళ్లలో

- కొత్త సంవత్సరంలో రైతులకు నిరంతర విద్యుత్తు, ఇంటింటికీ తాగునీరు
- మిషన్ భగీరథ సన్నాహక పరీక్షలో మంత్రి జూపల్లి


రైతులకు మిఠాయి తినిపిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూరు, న్యూస్‌టుడే : డెబ్బై ఏళ్లలో జరగని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడేళ్లలో చేశారని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్తు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి కొళాయిల ద్వారా తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. సోమవారం సాయంత్రం కొల్లాపూర్ మండలం ఎల్లూరు దగ్గర మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. కొల్లాపూర్ ప్రాంతానికి తాగునీరు అందించే పంపు మోటార్ల సన్నాహక పరీక్షను నిర్వహించారు. ఒక మోటారును ఆన్ చేయడంతో సర్జిపూల్ నుంచి ఏరోవేటర్ ద్వారా శుద్ధజలం ప్లాంటులోకి, అక్కడి నుంచి సంపువెల్‌లోకి తాగునీరు చేరింది. డీఈ అంజద్ పాషా, జేఈలు, గుత్తేదారు ప్రతినిధులు పథకం గురించి మంత్రికి వివరించారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడారు. గతంలో సాగు, తాగునీటికి, విద్యుత్‌కు ఎంతో ఇబ్బందులు ఉండేవన్నారు. నేడు మిషన్‌భగీరథ పథకం ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాలకు, రంగారెడ్డి జిల్లాకు, కొంత నల్గొండ జిల్లా ప్రజలకు తాగు నీరందిస్తామన్నారు. 1.50 లక్షల కిలోమీటర్ల మేర పైపుల నిర్మాణం చేసి, ప్రతి గ్రామంలో ట్యాంకులు, ఇంటింటికి కొళాయితోపాటు అంతర్జాల కనెక్షన్లకు ఏర్పాట్లు చేశామన్నారు. దీనిద్వారా 20 వేల గ్రామాల పరిధిలో 50 లక్షల జనాభాకు తాగునీరు అందుతుందన్నారు. గతంలో వ్యవసాయానికి 6 నుంచి 9 గంటల విద్యుత్తు సరఫరా అయ్యేదని, సోమవారం నుంచి 24 గంటల పాటు సరఫరా చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కేఎల్ఐ, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల ద్వారా 7 నుంచి 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా 10 లక్షల ఎకరాలకు నీరందిస్తామన్నారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులతో కలిసి పాలతో అభిషేకం చేశారు. మంత్రి రైతులకు మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ జూపల్లి రఘుపతిరావు, మార్కెట్ వైస్ ఛైర్మన్ ఎక్బాల్, ఈఈఎంఎం డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, సర్పంచి బాల్‌రాజు, తెరాస మండల అధ్యక్షుడు రాజేష్, ఎంపీటీసీ సభ్యుడు స్వామి, తెరాస నాయకులు పాల్గొన్నారు.


ప్లాంటు వద్ద నీటి ప్రవాహం పరిశీలిస్తున్న మంత్రి


ఏరోవేటర్ వద్ద ఎగసిపడుతున్న శుద్ధజలం

మత్స్య సంపదకు గిట్టుబాటు కల్పించాలి

మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నేత తెలుగు సత్తయ్య

వీపనగండ్ల, న్యూస్‌టుడే : మత్స్య సంపదకు గిట్టుబాటు ధర కల్పించి, చేపల పోషకాహార విలువలను ప్రభుత్వం ప్రచారం చేయాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మత్స్యకార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాలు, జిల్లా, మండల కేంద్రాలలో శాశ్వతంగా చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేసి, వాటి నిర్వహణ బాధ్యతలను మత్స్యకార్మిక సంఘాలకే ఇవ్వాలన్నారు. 50 ఏళ్లు దాటిన కార్మికులకు రూ.3 వేలు పింఛను ఇవ్వాలని.. ప్రమాదంలో మృతిచెందిన కార్మికులకు రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళలకు మత్స్యమిత్ర గ్రూప్ ద్వారా ఎలాంటి షరతులు లేకుండా 75 శాతం రాయితీతో రూ.10 లక్షల రుణాలివ్వాలని కోరారు. ఈ నెల 5న శంషాబాద్‌లో మహాగర్జన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ వెంకటయ్య, మిద్దె వెంకటయ్య, ఆంజనేయులు, నర్సింహ, నాగయ్య, శంకరయ్య, రాముడు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు సత్తయ్య

పాలమూరుతో కేఎల్ఐకి ముప్పు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈర్ల నర్సింహ

పెద్దకొత్తపల్లి, న్యూస్‌టుడే : పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి ముప్పు పొంచి ఉందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈర్ల నర్సింహ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్లలో కామ్రేడ్ లక్ష్మారెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కోసం తవ్వుతున్న కాల్వలతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాల్వలు దెబ్బతింటున్నాయని, ఆయకట్టు పొలాలు కూడా పోతున్నాయని చెప్పారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల సీపీఐ కార్యదర్శులు కందాళ రామకృష్ణ, బాల్‌నర్సింహ, నాయకులు ఏసయ్య, విజయుడు, శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ప్రాజెక్టులు తామే నిర్మించామని తెరాస ప్రభుత్వం హడావుడి చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రాజెక్టు పనులు 80 శాతం మేర పూర్తి చేశారని అన్నారు. రైతు రుణమాఫీ అపహాస్యం పాలైందన్నారు. దేశం, రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెన్నచర్లలో కామ్రేడ్ లక్ష్మారెడ్డి పేదలకు చేస్తున్న మేలు చూసి ఓర్వలేకనే కొందరు అతడిని హతమార్చారని కందాళ రామకృష్ణ, బాల్‌నర్సింహ గుర్తు చేశారు. లక్ష్మారెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళి అర్పించారు.


స్థూపం వద్ద నివాళి అర్పించి, మాట్లాడుతున్న ఈర్ల నర్సింహ



కొత్త సంవత్సర వేడుకల్లో మద్యం తెగ తాగేశారు.. గత ఏడాది కంటే ఈ ఏడాది అమ్మకాలు విపరీతంగా పెరిగాయి.. మద్యం దుకాణాలు అర్ధరాత్రి వరకు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.. ఇదే సమయంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.. డ్రంక్అండ్‌డ్రైవ్ తనిఖీలు సైతం పటిష్ఠంగా చేశారు.. అర్ధరాత్రి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు..

- గతేడాది కంటే పెరిగిన అమ్మకాలు
- డ్రంక్ అండ్ డ్రైవ్‌లలో 67 కేసులు నమోదు

తెగ తాగేశారు!

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

ఈ ఏడాది కొత్త సంవత్సర వేడుకలకు మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. రూ. 3.47 కోట్ల మద్యం అధికంగా ఈ ఏడాది అమ్మకం జరిగింది. అయితే ధరలు పెంచుతున్న నేపథ్యంలో రెండు రోజులపాటు మద్యం దుకాణాలకు మద్యం అమ్మకాలను ప్రభుత్వం నిలిపివేసింది. ఇక డిసెంబర్ 31 ఆదివారం రావడంతో ఆ రోజు మద్యం డిపోకు సెలవు ఉంటుందని వ్యాపారులు భావించారు. ఈ నేపథ్యంలో 29వ తేదిన గత ఏడాది కంటే రూ. 3.29 కోట్ల మద్యం అధికంగా కొనుగోలు చేశారు. కాని ప్రభుత్వం అనుహ్యంగా మద్యం డిపోకు ఆదివారం కూడా పని దినంగా నిర్ణయించడంతో ఆ రోజు కూడా అమ్మకలు జరిగాయి. ఇటీవల ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం సీసాలపై కొత్త ధరలు ముద్రించలేదు. దీనిని అసరాగా చేసుకున్న వ్యాపారులు అధిక ధరకు విక్రయించారు.

2017 చివరి మూడు రోజుల్లో స్టాక్ పాయింట్ నుంచి మద్యం కొనుగోళ్లు ఇలా..

తేదీ	2016	2017
డిసెంబరు 29	రూ. 3.40 కోట్లు	రూ. 6.69 కోట్లు
డిసెంబరు 30	రూ. 4.49 కోట్లు	రూ. 4.65 కోట్లు
డిసెంబరు 31	రూ. 3.92 కోట్లు	రూ. 3.94 కోట్లు
మొత్తం	రూ.11.81 కోట్లు	రూ.15.28 కోట్లు

విస్తృతంగా తనిఖీలు..

జిల్లాలో ఈ ఏడాది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను అధికారులు విస్తృతంగా నిర్వహించారు. ప్రధానంగా రాత్రి పది గంటల నుంచి పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతోపాటు జడ్చర్ల, అడ్డాకుల, బాలానగర్, మహబూబ్‌నగర్, నారాయణపేట ప్రాంతాల్లో విస్తృతంగా అధికారులు తనిఖీలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించగా 47 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. నారాయణపేట సబ్‌డివిజన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 20 మంది వాహనదారులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో అత్యధిక మంది యువత ఉండడం గమనార్హం. అయితే చాలామంది అత్యధికంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. బ్రీతింగ్ ఎనలైజరు పరీక్షలో వందకు పైగా పాయింట్లు సాధించిన వారే ఎక్కువగా ఉన్నారు. పాయింట్ తగ్గేందుకు బ్రీతింగ్ ఎనలైజర్‌లు ఊదకుండా ఉండేందుకు చేసిన ప్రయత్నాలు చుట్టుపక్కల వారికి నవ్వు పుట్టించాయి. త్వరలోనే వీరిని న్యాయస్థానంలో పోలీసు అధికారులు హాజరు పరిచే అవకాశం ఉంది.



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహిస్తున్న సిబ్బంది

కొత్త ఏడాది తొలిరోజు...

మన్యంకొండకు పోటెత్తిన భక్తులు



మన్యంకొండ కోనేరు పరిసరాల్లో భక్తుల కోలాహలం

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : ఏడాది పొడవునా జయం కలగాలని, తమ కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ కొత్త ఏడాది తొలిరోజున భక్తులు మన్యంకొండకు పోటెత్తారు. శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో మన్యంకొండకు తరలి వచ్చి ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు. కోనేరు మొదలు గర్భగుడి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం 7 గంటల నుంచే మన్యంకొండకు భక్తుల రాక మొదలైంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం సిబ్బంది చర్యలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయల విక్రయ టెండరు గడువు పూర్తవడంతో దేవస్థానం యాజమాన్యమే కోనేరు ప్రాంతంలో కొబ్బరికాయల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు కొబ్బరికాయలు సరఫరా చేసింది.

పచ్చళ్ల తయారీలో మహిళా సంఘాలు

కలెక్టర్ చేతుల మీదుగా విక్రయాలు ప్రారంభం



విక్రయానికి సిద్ధం చేసిన పచ్చళ్ల సీసాలతో మహిళా సంఘం సభ్యులు, డీఆర్‌డీఏ-ఐకేపీ అధికారులు

పాలమూరు, న్యూస్‌టుడే : స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు రకాల పచ్చళ్ల విక్రయాలను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ప్రారంభించారు. అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన శ్రీలక్ష్మి గ్రామైక్య సంఘం సభ్యులు సోమవారం కలెక్టర్‌ను కలిశారు. పచ్చళ్ల తయారీని ప్రారంభిస్తున్నామని చెప్పి ఆయన చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభింపజేశారు. అనంతరం డీఆర్‌డీఏ-ఐకేపీ కార్యాలయానికి చేరుకుని అక్కడ విక్రయించారు. సమీపంలో ఉన్న బ్యాంకులు, హోటళ్లు, ఉద్యోగులకు పచ్చళ్లను అమ్మారు. ఈ సందర్భంగా గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు శాంతకుమారి మాట్లాడుతూ తమ సంఘం నుంచి అనేక మంది స్వయం ఉపాధిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ-ఐకేపీ డీపీఎంలు నాగమల్లిక, లక్ష్మయ్య, అడ్డాకుల ఏపీఎం సుధీర్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు జట్టు పయనం



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన టేబుల్ టెన్నిస్ జట్టు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : గుజరాత్ రాష్ట్రం వడోదరలో ఈ నెల 3 నుంచి 7వ తేది వరకు నిర్వహించనున్న 63వ జాతీయ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) అండర్-17 టేబుల్ టెన్నిస్ టోర్నీకి తెలంగాణ బాలికల జట్టు సోమవారం బయలుదేరింది. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి విజేతగా నిలవాలని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎం. హన్మంతు అభినందించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వేణుగోపాల్, జగన్‌మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తలాఖ్ బిల్లును రాజ్యసభలో అడ్డుకోవాలి

ఆల్‌మేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఫారుఖ్‌హుసేన్



మాట్లాడుతున్న ఫారుఖ్‌హుసేన్

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : ట్రిపుల్ తలాఖ్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని, దీనిని రాజ్యసభలో ఎంపీలు అడ్డుకోవాలని ఆల్‌మేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫారుఖ్‌హుసేన్ కోరారు. సోమవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆల్‌మేవా సంఘ సమావేశంలో మాట్లాడారు. ముస్లిం మహిళల ఉద్ధరణ కోసం ట్రిపుల్ తలాఖ్‌కు చట్టబద్ధత కల్పిస్తున్నామని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇస్లాంలోని ముస్లిం పర్సనల్‌లా షరియత్ ప్రకారం వివాహ చట్టాలున్నాయని పేర్కొన్నారు. దురుద్దేశంతో ఈ విధంగా పార్లమెంటులోని లోక్‌సభలో ఆమోదించినప్పటికీ రాజ్యసభలో ఈ బిల్లును రాజ్యసభ ఎంపీలు అడ్డుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇష్రత్‌అలి, నాయకులు వహీద్‌షా, రశీద్, ఖాజానిజాముద్దీన్, ఫెరోజ్‌ఖాన్, ఖాదర్, సిరాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు, అగ్నిమాపకశాఖ సిబ్బందికి సేవా పతకాలు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బందికి ప్రభుత్వం సేవా పతకాలను ప్రకటించింది. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఐటీ కోర్ టీంలో పని చేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి, డీఏఆర్ కానిస్టేబుల్ షబ్బీర్‌ఖాన్, రెండో పట్టణ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డి, ఉప్పునుంతల హెడ్‌కానిస్టేబుల్ కృష్ణయ్యలకు సేవా పతకాలు ఇచ్చారు. వీరితోపాటు అగ్నిమాపక శాఖలో నాగర్‌కర్నూల్ జిల్లా అగ్నిమాపక కేంద్రంలో లీడ్ ఫైర్‌మెన్‌గా పని చేస్తున్న సయ్యద్ ఆరీఫ్, అచ్చంపేట అగ్నిమాపక కేంద్రంలో పని చేస్తున్న లీడ్ ఫైర్‌మెన్ రామకృష్ణయ్యలకు కూడా సేవా పతకం ప్రకటించింది.

రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవాలి



జిల్లా మహిళా, పురుష బాస్కెట్‌బాల్ జట్లతో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో ప్రతిభ చాటి విజేతగా నిలవాలని బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకెర్ అన్నారు. సోమవారం రాష్ట్రస్థాయికి బయలుదేరిన బాస్కెట్‌బాల్ జట్లను అభినందించి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పురుషులతో సమానంగా మహిళలు సైతం పోటీల్లో రాణించాలన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అర్షద్‌అలి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళా, పురుషుల టోర్నీ జనవరి 1 నుంచి 3 వరకు ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో శిక్షకుడు ఖలీల్, ఖాసిం పాల్గొన్నారు.

- పురుషుల జట్టుకు మహ్మద్ నయీం, రాంమనోహర్‌రెడ్డి, మహేశ్, రాషద్, జకీవుల్లా, సయీద్‌అలీ, ఆంజనేయులు, యాసర్, పృథ్వీరాజ్, మధుకర్, అరవింద్, ఖాజా సల్మాన్ ఎంపికయ్యారు. మహిళల జట్టుకు భావన, జ్యోతి, అర్షిత, స్వర్ణలత, ప్రియాంక, సిరిమల్లిక, సరస్వతి, తనూజ, రిషితారెడ్డి, రమ్య, హరిణిరెడ్డి ఎంపికయ్యారు.

చరవాణిలో కొలువు నైపుణ్యం

- అందుబాటులో కౌశల్‌పంజీ యాప్
- 10వ తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసిన వారు నమోదుకు అర్హులు
- యువతకు శిక్షణ, ఉపాధి కల్పన

పోటీ నేపథ్యంలో కొలువు సాధన ఇబ్బందిగా మారుతోంది. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ, ఇతర వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసినా.. ఉద్యోగ అవకాశాలు లేక యువతకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఏదో ఒక ఉద్యోగం చేయాలనే తపనతో చిన్న ప్రకటన వచ్చినా ఆయా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఉద్యోగ సాధనకు ముఖాముఖి పరీక్షలకు (ఇంటర్వ్యూలకు) హాజరవుతున్నా.. చేతిలో పట్టా ఉన్నా సరైన నైపుణ్యాలు లేక చాలా మంది యువత ఉద్యోగ సాధనలో విఫలమవుతున్నారు. యువతలో సాధారణ చదువుతో పాటు, నైపుణ్యాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌశల్ యోజన కింద కౌశల్ పంజీ అనే యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా యువత నైపుణ్యాల సాధనకు పేర్లు నమోదు చేసుకుంటే వారికి శిక్షణతో పాటు, మంచి భవిష్యత్తును అందిపుచ్చుకోవచ్చు.

- న్యూస్‌టుడే, దేవరకద్ర గ్రామీణం



నమోదు ఇలా..

- గూగుల్ ప్లేస్టోర్‌లో కౌశల్ పంజీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- యాప్‌ను ప్రారంభించగానే పైభాగంలో క్యాన్‌డిడేట్ రిజిస్ట్రేషన్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే దరఖాస్తు ఫారం వస్తుంది. వాటిలో ఉన్న వివరాలను పొందుపర్చుకోవాలి.
- దరఖాస్తు చేసుకునే వారికి 18 ఏళ్ల నుంచి 35 సంవత్సరాలలోపు ఉండాలి.
- ఆధార్, రేషన్‌కార్డు వివరాలతో పాటు విద్యార్హతలు నివసిస్తున్న ప్రదేశం వంటి వివరాలు నమోదు చేయాలి.
- ఉద్యోగావకాశాలు పొందాలనుకునే వారికి అర్హత మేరకు అవకాశం ఉంటుంది. స్వయం ఉపాధి కోసమైతే యూనిట్లను నెలకొల్పడానికి అవసరమైన శిక్షణను ఇచ్చి రుణాల మంజూరుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సాయం చేస్తుంది. యాప్‌లో దరఖాస్తు ప్రక్రియ పూర్తి అయిన వారికి ఐడీ నెంబరు కేటాయిస్తారు. కౌశల్ పంజీ యాప్ గురించి జిల్లా యువతకు డీఆర్‌డీవో అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.



శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

కౌశల్ పంజీ యాప్‌లో వివరాలు నమోదు చేసుకుంటే మారుతున్న కాలానికి అనుగుణంగా యువత జీవితంలో స్థిరపడేలా నైపుణ్యాలు, భావవ్యక్తీకరణను పెంపొందించుకోవచ్చు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రత్యేక శిక్షణను అందిస్తోంది. పదో తరగతి నుంచి డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారికి వివిధ కోర్సులకు అనుగుణంగా నెల, మూడునెలల పాటు శిక్షణ ఇస్తూ భోజన వసతి, సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తుంది. శిక్షణను పూర్తి చేసిన వారికి వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది.

ఉమ్మడి జిల్లాలో 4,257 మంది దరఖాస్తు : పాలమూరు ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువత నైపుణ్యాలను పెంపొందించుకోవటంతో పాటు, ఉపాధి కోసం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ కౌశల్ యోజనలో 4,261 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అర్హులైన 130 మందిని శిక్షణకు ఎంపిక చేసేందుకు దస్త్రాలను పరిశీలించారు.

జిల్లాల వారీగా వివరాలు ఇలా..

జిల్లా పేరు	దరఖాస్తు చేసుకున్న వారు	పరిశీలన పూర్తి అయినవి
మహబూబ్‌నగర్	1,744	82
వనపర్తి	834	18
నాగర్‌కర్నూల్	646	23
జోగులాంబ	1,037	07

సద్వినియోగం చేసుకోవాలి..



దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ద్వారా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలి. కౌశల్ పంజీ యాప్‌పై జిల్లాలో అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటి వరకు గత మూడేళ్ల నుంచి సుమారు 900 మంది యువతకు ఉపాధి శిక్షణను ఇచ్చి వారిలో 800 మంది యువతకు ఉపాధిని కల్పించారు. నిరుద్యోగ యువత వివరాలు నమోదు చేసుకుంటే వారి వివరాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి ఆయా కంపెనీలకు తెలిపి అవకాశాలను కల్పిస్తుంది.


- దామోదర్‌రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి, మహబూబ్‌నగర్

- పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు
- ప్రతిభావంతులకు శేషిరెడ్డి సోదరుల అండ
- ఏటా ఒక్కొక్కరికి రూ. 20వేల అందజేత

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని వారికి బాగా తెలుసు. అందుకే పేదరికం చదువుకు అడ్డు కారాదని ఆలోచించారు.. ప్రతిభావంతులైన విద్యార్థులను సాయం అందించి ప్రోత్సహిస్తే జీవితంలో స్థిరపడటంతోపాటు సమాజానికి సేవలందించే స్థాయికి ఎదుగుతారని భావించారు. అందుకే ఎక్కడ ప్రతిభావంతుడైన పేద విద్యార్థి ఉన్నా వెతుక్కుంటూ వెళ్లి వారి వెన్ను తడుతున్నారు. ఆర్థికంగా ఆదుకుంటూ ఉన్నత విద్యాభ్యాసంలో ముందుకు నడిపిస్తున్నారు. స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న శేషిరెడ్డి సోదరులపై 'న్యూస్‌టుడే' కథనం.

న్యూస్‌టుడే, మల్దకల్

చదువుకు సాయం.. భవితకు ఊతం



సాయంతో సీఏ చదువుతున్నా



పవిత్ర

నా పేరు పవిత్ర. అమ్మ సరస్వతి, నాన్న తిమ్మయ్య శెట్టి. గట్టు గ్రామం. పేద కుటుంబం. పదో తగతిలో 443 మార్కులు వచ్చాయి. ఇంటర్‌లో 918 మార్కులు సాధించి ఆర్థిక శాస్త్రం విభాగంలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించా. కానీ ఆర్థిక పరిస్థితుల వల్ల తల్లిదండ్రులు చదివించలేదు. నేను సీఏ చేయాలని కోరిక. ట్రస్టు దృష్టికి వెళ్లటంతో ఏటా రూ. 20వేల ఆర్థికసాయం అందిస్తున్నారు. హైదరాబాద్‌లో సీఏ మూడో సంవత్సరం చదువుతున్నా. ఇప్పటిదాకా రూ. 60వేలు ఇచ్చారు.

అయిజ మండలం వేణిసోంపురం గ్రామానికి చెందిన సోదరులు శేషిరెడ్డి, జీవన్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. గద్వాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రధానాచార్యులుగా పనిచేస్తున్న చిన్ననాటి స్నేహితుడు రఘునాథ్ ద్వారా పేద విద్యార్థుల గురించి తెలుసుకున్నారు. ప్రతిభ ఉన్నా ఆర్థిక స్థోమత లేక ఉన్నత విద్య అభ్యసించలేకపోతున్నారని తెలపటంతో స్పందించారు. విద్యలో అట్టడుగున ఉన్న జిల్లాలో యువతకు చేయూత ఇవ్వాలని సంకల్పించారు. తల్లిదండ్రుల పేరిట 2008లో కేశవరెడ్డి ప్రమీలమ్మ ట్రస్టును ఏర్పాటు చేశారు. మల్దకల్, గద్వాల మండలంలో పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఏటా సాయం అందిస్తూ పీజీ వరకు చదివిస్తున్నారు. ఇంటర్‌లో టాపర్లుగా నిలిచిన, బీటెక్, సీఏ, బీఫార్మసీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఏటా రూ. 20వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారు. వారి జీవితాలకు బంగారు బాట వేస్తున్నారు.

- గట్టు మండలం సల్కాపురానికి చెందిన విజయ్‌ది నిరుపేద నేపథ్యం. ఇంటర్‌లో 921 మార్కులు వచ్చాయి. బీటెక్ చేయాలన్నది కోరిక. కానీ చేతిలో చిల్లిగవ్వ లేదు. తల్లిదండ్రులు ఇంటి వద్ద పనిచేయమన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. రెండేళ్లుగా అతడికి రూ. 40వేలు అందించారు. ప్రస్తుతం విజయ్ బీటెక్ రెండో సం॥ చదువుతున్నాడు.
- గద్వాల పట్టణానికి చెందిన రమ్య తండ్రి చంద్రశేఖర్‌రెడ్డి చనిపోయారు. తల్లి ఆరాధనమ్మ నానాపాట్లు పడుతూ పోషిస్తోంది. 2010లో పదో తరగతిలో 540 మార్కులు సాధించటంతో అందరూ అభినందించారు. ఇంజినీరింగ్ చేయాలన్నది కోరిక. కానీ స్థోమత లేదు. ట్రస్టు ఆధ్వర్యంలో ఆమెను చదివిస్తున్నారు. తండ్రి లేని తనను తండ్రిలా ఆదరించారని రమ్య చెబుతోంది.
- మల్దకల్‌కు చెందిన కృష్ణవేణి ప్రభుత్వ కళాశాలలోనే చదివినా ఇంటర్‌లో 890 మార్కులు వచ్చాయి. ఇంజినీరింగ్ చేయాలని ఉన్నా పేదరకం ఆమెకు అవరోధంగా మారింది. ట్రస్టు ముందుకు వచ్చి చదివించే బాధ్యత తీసుకుంది. ఏటా రూ. 20వేల చొప్పున నాలుగేళ్లలో రూ. 80వేలు ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణవేణి ఉద్యోగాన్వేషణలో ఉన్నారు.

ప్రయోజకులు కావటం ఆనందంగా ఉంది

అక్షరాస్యతలో వెనుకబడిన జిల్లాలో విద్యను ప్రోత్సహించాలని అమ్మానాన్నల పేర ట్రస్టును ఏర్పాటుచేశాం. మా చిన్ననాటి స్నేహితుడు రఘునాథ్ సూచనతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్య చదవలేని వారిని ఎంపిక చేసుకుని సాయం అందిస్తున్నాం. పదో తరగతి, ఇంటర్‌లో టాపర్లకు ప్రోత్సాహక నగదు అందిస్తున్నాం. మా సాయం వల్ల ప్రయోజకులు కావటం ఆనందంగా ఉంది.

- శేషిరెడ్డి, అమెరికా



విద్యార్థినికి ఫీజు అందిస్తున్న శేషిరెడ్డి సోదరులు

ట్రస్టు వల్లనే ఎం ఫార్మసీ పూర్తిచేశా..

నా పేరు శ్రీరాములు. అమ్మ నర్సమ్మ. నాన్న దుబ్బలన్న. ధరూరు మండలం దోర్నాల స్వగ్రామం. పదో తరగతిలో మంచి మార్కులు, ఇంటర్‌లో 900లకు పైగా మార్కులు సాధించా. పేద కుటుంబం కావటంతో ఉన్నత చదువుకు ఇబ్బంది ఎదురైంది. కేశవరెడ్డి ట్రస్టుకు తెలపటంతో స్పందించి ఎం ఫార్మసీ వరకు చదివించారు. ఇప్పటిదాకా రూ. 80వేలు సాయంగా ఇచ్చారు. ఎంతో ఆనందంగా ఉంది.



తల్లిదండ్రులతో శ్రీరాములు

ఆగుతుందనుకున్న చదువు సాగుతోంది..

నాపేరు నారాయణ. నాన్న రామగోవిందు, తల్లి అలివేలమ్మ. స్వగ్రామం ఇటిక్యాల మండలం వల్లూరు. ఇంటర్‌లో 900 వరకు మార్కులు సాధించా. ఉన్నత విద్య చదవడానికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని ట్రస్ట్ సాయం అందించింది. వారి సాయంతో పాలిటెక్నిక్ కోర్సు చదువుతున్నా. నేనిది ఊహించలేదు. ఆగుతుందనుకున్న చదువు కొనసాగుతుండటం చాలా ఆనందంగా ఉంది.



ఆర్థికసాయం అందుకుంటున్న నారాయణ

సమాజ హితం..

సందీప్ జపం

- కుంచె పడితే బొమ్మకు ప్రాణమే
- చిన్న సినిమాలతో ప్రయాణం
- యువకుడి కళానైపుణ్యం

బొమ్మలు గీయడమంటే ఆ యువకుడికి ఎంతో ఆసక్తి. ఆ ఆసక్తికి ఆచరణ రూపం కల్పిస్తూ అందమైన చిత్రాలు గీస్తున్నారు. ఆ ఆసక్తే లఘుచిత్రాల చిత్రీకరణపై నడిపించింది. ఇలా. . సమాజంలో నెలకొన్న దుస్థితి, సామాజిక రుగ్మతల నివారణే లక్ష్యంగా ఓ వైపు బొమ్మలు గీస్తూనే మరో వైపు లఘుచిత్రాలను గీస్తున్నారు. బొమ్మలు గీయడం, లఘుచితాల చిత్రీకరణలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువకుడి పయనమిలా..

- న్యూస్‌టుడే, తిమ్మాజిపేట



కుడ్యంపై బొమ్మ గీస్తున్న సందీప్

యువ

తిమ్మాజిపేటకు చెందిన మంగి సందీప్‌కు చిత్రకళలో ప్రావీణ్యం ఉంది. తన నైపుణ్యాన్ని సామాజిక దూరాచారాల నిరోధానికి వినియోగిస్తూ ఆయన గీసే చిత్రాలు ఆలోచింపజేస్తున్నాయి. ఈ క్రమంలో ఆడియో క్యాసెట్లపై బొమ్మలు వేయడం ప్రారంభించారు. ఇప్పటి వరకు ఆయన పలు భక్తిగీతాలు, జానపదాలకు సంబంధించిన ఆడియో క్యాసెట్లకు బొమ్మలు వేశారు. కవితలు రాయడంలోనూ ప్రతిభ చూపే ఆయన ఏ రంగమైనా సామాజిక దురాచారాలపై, రుగ్మతలపై ఆయన ఆవేదనను ప్రతిఫలిస్తుంది. యువత పెడదోవపట్టకుండా, ఆలోచింపజేసే విధంగా ఉండటం విశేషం. చిన్నారులను ఆకట్టుకొనేలా బొమ్మలను తిప్పి(రివర్స్‌గా) గీయడం ఈయన ప్రత్యేకత.

ఆలోచింపజేసేలా.. : సందీప్ ఓ వైపు బొమ్మలు వేస్తూనే మరో వైపు సమాజాన్ని, యువతను ఆలోచింపజేసేలా లఘుచిత్రాలను చిత్రీకరిస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన 'స్నాచే', 'హెల్మెట్', 'కుడిఎడమైతే..' తదితర లఘుచిత్రాలు చిత్రాలను చిత్రీకరించి గుర్తింపు సాధించారు. వీటన్నింటినీ యూట్యూబ్‌లోనూ అప్‌లోడ్ చేశారు. ప్రస్తుతం యూట్యూబ్‌లో ప్రత్యేకంగా 'సక్సెస్ టాలెంట్స్ విజన్' అనే ఛానల్‌నూ నిర్వహిస్తున్నారు. యువకులు పెడదోవ పట్టకుండా లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకెళ్లాలి అన్న కోణంలో ఆయన లఘుచిత్రాలను రూపొందించడంతోపాటు తన ఛానల్ ద్వారా సందేశాలను ఇస్తున్నారు.



లఘుచిత్రం చిత్రీకరణలో సందీప్





నేటి సమాజంలో మహిళ పరిస్థితి, నిర్భయ చట్టంపై సందేశం.. పేదరికంతో బిడ్డను చెత్తకుండీలో వేస్తున్న మహిళ దీనావస్థపై గీసిన చిత్రం

సమాజ పరివర్తన కోసమే..: ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీ నేరసంస్కృతి పెరిగిపోతోంది. ఈ పరిజ్ఞానాన్ని మంచి, అభివృద్ధికోసం వినియోగించుకోవాల్సిన యువత దుర్వినియోగం చేస్తూ పెడదోవపడుతోంది. యువతను సన్మార్గంలో నడిపించడానికి లఘుచిత్రాలను రూపొందించడంతోపాటు ప్రత్యేకంగా యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నా. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా. . వీటిని కొనసాగిస్తున్నా. ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తే సమాజానికి ఉపయోగపడే మరిన్ని లఘుచిత్రాలను చిత్రీకరిస్తూ బొమ్మలను గీస్తా.

- మంగి సందీప్, తిమ్మాజిపేట

- ఉత్తరాల బట్వాడాలో నారీమణులు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 300 మంది వరకు విధులు

తంతిలో ఇంతి

న్యూస్‌టుడే, మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్)

మహిళ

ఒకప్పుడు పల్లెలు, పట్టణాలు, నగరాల్లో కేవలం పురుషులే ఇంటింటికి తిరుగుతూ ఉత్తరాలు బట్వాడా చేసేవారు.. కాని అన్ని రంగాల్లో మార్పులు వచ్చినట్లే ఇక్కడా వచ్చింది.. మహిళలు కూడా ఈ రంగంలో రాణిస్తున్నారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా డివిజన్ల పరిధిలో ఉత్తరాలను పంపిణీ చేస్తున్న వారిలో ఎక్కువమంది గ్రామీణ డాక్‌సేవక్‌లు, తపాలా శాఖ గుర్తించిన పోస్టుమెన్లున్నారు. వనపర్తి డివిజన్‌లో పరిధిలో 400 మంది వరకు, మహబూబ్‌నగర్ డివిజన్ పరిధిలో 600 పైబడి ఉన్నారు. వీరిలో 30 శాతం వరకు మహిళలు ఉత్తరాలను పంపిణీ చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు. వీరిలో కొందరు సైకిళ్లపై, ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ఉత్తరాలను బట్వాడా చేస్తూ పురుషులకు తామేమీ తీసిపోమని నిరూపిస్తున్నారు. తపాలా శాఖ పోస్టుల్లో మహిళలు గతంలో కేవలం కార్యాలయాలకే పరిమితమయ్యేవారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలోనూ తమ సేవలు అందిస్తున్నారు. తమకు కేటాయించిన డివిజన్ ప్రాంత ప్రజలతో సఖ్యతగా మెలుగుతూ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందుతున్నారు. ఉదయం 8.30 గంటలకే కార్యాలయానికి చేరుకుని ఉత్తరాలను వేరు చేయటంతో పాటు రిజిస్టరు పోస్టులను కంప్యూటరులో నమోదు చేస్తారు. ఈ తంతు పూర్తయిన తరువాత తమ ప్రాంతాలకు చెందిన ఉత్తరాలను తీసుకుంటారు. రోజుకు 100 నుంచి 200 వరకు ఉత్తరాలను పంచుతున్నారు. తపాలాశాఖలో పోస్ట్‌ఉమెన్లుగా పని చేస్తున్న మహిళలందరు మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన వారే. ఇందులో కొందరు గ్రామీణ డాక్ సేవక్‌గా పనిచేసి పదోన్నతిపై పోస్టు ఉమెన్‌గా ఉద్యోగాలు పొందారు.



మహబూబ్‌నగర్ : ఉత్తరాలను వేరు చేసే విధుల్లో ఉద్యోగులు

ప్రజలతో మమేకం..



మాది మంచిర్యాల. బీటెక్ పూర్తి చేశా. వ్యవసాయ కుటుంబం. 2015 ఫిబ్రవరిలో పోస్టుమెన్ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాను. ప్రజలతో మమేకమయ్యే ఉద్యోగాల్లో ఇదీ ఒకటి. అందుకే మొదట ఆలోచించినా తరవాత ఆసక్తితో పని చేయడం మొదలు పెట్టా. కేంద్రప్రభుత్వ రంగ ఉద్యోగం కాబట్టి అంచెలంచెలుగా ఎదగాలని ఉంది. ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో ఉత్తరాలు బట్వాడా చేస్తాను.

- బి.స్వప్న, మహబూబ్‌నగర్

గ్రామీణ డాక్ సేవక్ నుంచి..



తపాలా శాఖలో గతంలో పురుషులు మాత్రమే ఉత్తరాలను పంపిణీ చేసేవారు. వారితో సమానంగా రాణించగలనన్న నమ్మకంతో ముందడుగు వేశా. గ్రామీణ డాక్‌సేవక్‌గా పనిచేసిన నేను అయిదేళ్ల తరవాత శాఖాపరమైన పరీక్ష రాయగా పోస్ట్‌ఉమెన్‌గా ఎంపికయ్యాను. కుటుంబసభ్యుల సహకారంతో ఉద్యోగంలో రాణిస్తున్నా. ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తున్నా. కేంద్రప్రభుత్వ రంగ ఉద్యోగమైనందున ఇదే రంగంలో రాణించాలనుంది. భవిష్యత్‌లో మరిన్ని శాఖాపరమైన పరీక్షలు రాసి ఉన్నతంగా ఎదుగుతాననే నమ్మకముంది.

- జి.తేజస్విని, మహ్మదాబాదు

మొదట్లో భయపడ్డా



ఉత్తరాలు బట్వాడా చేయాలని అధికారులు పేర్కొనడంతో మొదట్లో కొంత భయమేసింది. ప్రస్తుతం అటు తపాలాశాఖ ఉద్యోగులు, ఇటు ఉత్తరాలు అందుకునే ప్రజలతో సఖ్యతగా మెలుగుతూ రాణిస్తున్నా. 2010లో నా భర్త ఆకస్మికంగా మరణించారు. ఆ సమయంలో తపాలశాఖ ఉన్నతాధికారులు నాకు ఉద్యోగ అవకాశం కల్పించారు. వనపర్తిలో విధులు నిర్వహించే నేను ఇంటింటికి తిరుగుతూ ఉత్తరాలను అందిస్తుండటంతో నేను విధులు నిర్వహించే ప్రాంతంలో అందరితో సత్సంబంధాలు నెలకొన్నాయి.

- లలిత, వనపర్తి

సమష్టి సహకారం.. గ్రామస్వరాజ్యం సాకారం

ఆదర్శం

- 2013 నుంచి ప్రణాళికల అమలుకు చర్యలు
- ఆదర్శంగా గోపన్‌పేట పంచాయతీ

గ్రామాభివృద్ధికి ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడలేదు..ప్రజలందరూ పార్టీలను పక్కన పెట్టేసి సమష్టిగా కదిలారు..చేయిచేయి కలిపారు..ఇంకేం గ్రామం రూపురేఖలు మారాయి.. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు పడ్డాయి..స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం వీరికి తోడుగా నిలిచారు.. ప్రభుత్వం చేయలేని పనులను సైతం ప్రజలు ఐక్యంగా అభివృద్ధి చేసుకొని గోపన్‌పేట గ్రామస్థులు ఆదర్శంగా నిలిచారు..

- న్యూస్‌టుడే, ఆత్మకూరు



ప్రజలు, స్వచ్ఛంద సంస్థ సహకారంతో బాలకిష్టాపూర్‌లో నిర్మించిన సామూహిక భవనం

గోపన్‌పేట పంచాయతీ ఏకీకృత గ్రామాభివృద్ధికి 2013- 2014లో పంచవర్ష ప్రకాళికను సిద్ధం చేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదేళ్ల కాలపరిమితిని పరిగణనలోకి తీసుకొని మండల గ్రామీణ భాగస్వామ్య సంస్థ సహకారంతో రూపొందించిన ప్రణాళికలో వార్డుల వారీగా మినీ గ్రామసభలను నిర్వహించి అభిప్రాయాలను సేకరించారు.

మినీ గ్రామసభలు : ప్రతి 40 రోజులకు విధిగా గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసే మినీ గ్రామసభలకు ప్రతి వార్డు నుంచి విధిగా 5 మంది సభ్యులు హాజరై అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకున్నారు.

అమలు తీరు ఇలా.. : 2013- 2014 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో, గిరిజన తండాల్లో వార్డు కమిటీలు ప్రతిపాదించిన మేరకు అంతర్గత సిమెంట్ రహదారులు, మురుగు కాలువలతో పాటు తాగునీటి సరఫరా పైప్‌లైన్ పనులను చేపట్టారు. దీనికి రూ. 11.33 లక్షల ప్రభుత్వ నిధులను వ్యయం చేశారు.

- 2014-15లో అంతర్గత సిమెంట్ రహదారులతోపాటు, 70 మీటర్ల మేరకు మురుగు కాలువలు, వంట గదుల నిర్మాణం, పంచాయతీ భవనం మరమ్మతులు, తాగునీటి బోర్లు వేయించి, పైప్‌లైన్‌ల నిర్మాణానికి రూ. 14.40 లక్షలు వ్యయం చేశారు.
- 2015- 16 ఆర్థిక సంవత్సరంలో 350 మీటర్ల మేరకు మురుగు కాలువల నిర్మాణానికి రూ. 5.44 లక్షలు, విద్యుత్తు నియంత్రికలు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి రూ. 17 లక్షల నిధులు వ్యయం చేశారు.
- 2016-17 ఆర్థిక సంవత్సరంలో అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణానికి రూ. 4.20 లక్షలు, మురుగు కాలువ నిర్మాణానికి రూ. 2.80 లక్షలు, అదనపు తరగతుల నిర్మాణానికి రూ. 19.50 లక్షల నిధులు వ్యయం చేశారు.




అందరి తోడ్పాటు : ప్రభుత్వ నిధులతోనే అన్ని సమస్యల పరిష్కారం సాధ్యపడదన్న వాస్తవాన్ని గ్రహించి, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తీసుకున్నాం. దీనికి పంచాయతీ పరిధిలోని గ్రామాలు, తండాలకు చెందిన ప్రజలు సమ్మతించారు. గ్రామస్థుల అందరి తోడ్పాటుతో పంచాయతీలో ఒక్కొక్కటి సమకూరుస్తున్నాం.

- వెంకటేష్, సర్పంచి, గోపన్‌పేట

ప్రజా భాగస్వామ్యంతో..

గ్రామీణ భాగస్వామ్య సంస్థ సహకారంతో రూ. 1.85 లక్షల వ్యయంతో గోపన్‌పేటలో పాడుబడ్డ బావిని పూడ్చి, ఆటస్థలంగా అందుబాటులోకి తెచ్చారు. గ్రామస్థులు రూ. 79,015 ఆర్థిక సాయం సమకూర్చారు. పంచాయతీ కేవలం రూ. 12 వేలను వ్యయం చేసింది. వీధి దీపాలను ఏర్పాటు చేసేందుకు రూ. 65,525 డబ్బును స్వచ్ఛంద సంస్థ సమకూర్చగా, గ్రామస్థులు రూ. 35,525 జమ చేశారు.

- అనుబంధ గ్రామమైన బాలకిష్టాపూర్ గ్రామంలో మత్స్యకారుల సామూహిక భవన నిర్మాణానికి రూ. 1.50 లక్షల నిధులను సమకూర్చగా పంచాయతీ నుంచి రూ. 50 వేలు కేటాయించారు. రూ. 3 లక్షల నిధులను స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమకూర్చుకున్నారు. గ్రామాల్లో చెత్త కుండీల ఏర్పాటుకు రూ. 2.50 లక్షల నిధులు అవసరమవుతుండగా పంచాయతీ 30 శాతం, ప్రజలు విరాళాల రూపంలో 20శాతం భరించేందుకు సిద్ధపడగా స్వచ్ఛంద సంస్థ 50శాతం నిధులు ఇచ్చింది.



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.


■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.



అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం


మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే

– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్
సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

వృద్ధురాలి హత్యకేసులో నిందితుల అరెస్టు

గోపాల్‌పేట, న్యూస్‌టుడే : రేవల్లి మండలం గొల్లపల్లి శివారులో హత్యకు గురైన మంగనూరుకు చెందిన వృద్ధురాలు మాసమ్మ(70) హత్యకేసులో ముగ్గురు నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు వనపర్తి పోలీసు వలయాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన కథనం మేరకు.. మాసమ్మ చిన్నకూతురు భాగ్యమ్మ రేవల్లి మండలం చెన్నారంలో ఉంటుంది. అక్కడికి వచ్చిన మాసమ్మను డిసెంబరు 25న మంగనూరుకు పంపేందుకు బిజినపల్లిలో బస్సు ఎక్కించమని గోపాల్‌పేటలోని మనువరాలు చెన్నమ్మకు చెప్పటంతో గోపాల్‌పేటలోని తన ఇంటికి తీసుకెళ్లింది. అదేరోజు రాత్రి చెన్నమ్మ బావ ఎర్రన్న, అక్క పద్మతో కలిసి ఆటోలో గొల్లపల్లి శివారుకు తీసుకెళ్లి హత్య చేసి వృద్ధురాలి వద్దనున్న గెంటీలు, చేతుల కడాలు తీసుకున్నారని తెలిపారు. అనుమానంతో చెన్నమ్మ, ఎర్రన్న, పద్మలను విచారించగా నేరం అంగీకరించారని, వారివద్ద నుంచి చేతి కడాలు, చెవి గెంటీలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు.

వేతన కమిటీ సిఫార్సులను అమలుచేయాలి

ఏఐజీడీఎస్‌యూ జాతీయ ప్రధాన కార్యదర్శి మహదేవయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మహాదేవయ్య

తెలకపల్లి, న్యూస్‌టుడే : గ్రామీణ తపాలా ఉద్యోగుల పరిస్థితులను మార్చుతూ వేతనాల అమలుకోసం నియమించిన కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను ప్రభుత్వంతక్షణమే అమలు చేయాలని ఆల్ ఇండియన్ గ్రామీణ్ డాక్ సేవక్ యూనియన్(ఏఐజీడీఎస్‌యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. మహాదేవయ్య డిమాండ్ చేశారు. సోమవారం తెలకపల్లిలో ఏర్పాటు చేసిన ఆ సంఘం వనపర్తి డివిజన్ సర్వసభ్య సమావేశంలో ఎస్.ఎస్. మహాదేవయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను సమాజం గుర్తిస్తున్నా.. ప్రభుత్వం, తపాలా శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు 7వ వేతన సంఘం నియమించి ఆ మేరకు వేతనాలు, ఇతర అలవెన్సులను చెల్లిస్తున్నా.. కేంద్రం ప్రభుత్వంలో భాగమైన గ్రామీణ తపాలా ఉద్యోగులకు మాత్రం నియమించిన కమిటీ నివేదికను అమలు చేయకుండా అన్యాయం చేయడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్టల్ పేమెంట్ బ్యాంకుల్లో గ్రామీణ తపాలా ఉద్యోగులే ప్రధాన పాత్ర పోషిస్తున్నారని వివరించారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తే పోరాటాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు జయరాజ్, శ్రీనివాస్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, ఆంజనేయులు, దామోదర్‌రెడ్డి, హరినాథరావు, జి.శంకరయ్య, ఎస్.శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి రక్తసిక్తం

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురి దుర్మరణం

కొత్త సంవత్సరంలో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది.. ఒకే రోజు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం చెందారు.. సిద్దిపేటకు చెందిన ఓ కుటుంబ సభ్యులు, బంధువులతో దైవ దర్శనానికి వెళ్తుండగా భూత్పూరు వద్ద ఒకరు దుర్మరణం చెందారు. ఇంకో ప్రమాదంలో మహబూబ్‌నగర్‌కు వస్తున్న వైద్యుడిని రోడ్డు ప్రమాదం కాటేసింది. మరో ఘటనలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇద్దరు రైతులు రోడ్డు ప్రమాదంలో బలయ్యారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

దైవదర్శనానికి వెళ్తూ గృహిణి .. ● విషాదం నింపిన వేడుకలు

భూత్పూర్, న్యూస్‌టుడే : కొత్త సంవత్సర వేడుకలు రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. రాత్రంతా వేడుకలు చేసుకొని ఇంటికి వెళ్తూ ఒకరు.. కుటుంబ సభ్యులతో దైవదర్శనం కోసం వెళ్తూ మరొకరు మృత్యువాత పడ్డారు. జాతీయ రహదారిపై కర్నూల్ మార్గంలో భూత్పూర్ వద్ద సోమవారం ఉదయం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల వివరాలు ఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం..

మంత్రాలయం వెళ్తూ మహిళ.. : సిద్ధిపేటకు చెందిన పబ్బా రాజు, పబ్బా విజయలక్ష్మి (29) కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి బొలేరో వాహనంలో మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి దర్శనానికి ఆదివారం రాత్రి బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున భూత్పూర్ (శేర్పల్లి) సమీపంలో వాహనడ్రైవర్ బచ్చురాజు నిద్రమత్తులోకి జారుకోవడంతో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో పబ్బా విజయలక్ష్మి (29)గొంతుకు బలమైన గాయమై అక్కడికక్కడే దుర్మరణం పాలైంది. వాహనంలోని అయిదుగురు పెద్దలు, ఇద్దరు చిన్నారులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. మృతురాలి తండ్రి వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.



బోల్తాపడిన బోలేరో వాహనం



మృతురాలు పబ్బా విజయలక్ష్మి

ట్రాలీ వాహనం ఢీకొని ఇద్దరు రైతులు..

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం కోనాపూర్ శివారులో ఆదివార అర్ధరాత్రి అనంతరం 12.20 గంటలకు రెండు ట్రాలీ వాహనాలు ఎదురెదురుగా ఢీకొని నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు మరణించారు. తాడూరు మండలం గుట్టలపల్లికి చెందిన చిందం ముత్తయ్య(46), తెలకపల్లి మండలం తాళ్లపల్లికి చెందిన కెంచ పర్వతాలు(25) కీర దోసకాయలను హైదరాబాద్‌లో విక్రయించడానికి బొలేరో ట్రాలీలో వెళ్తుండగా కోనాపూర్ వద్ద ఎదురుగా వస్తున్న మరో ట్రాలీ వాహనం ఢీకొంది. దీంతో ఆ రైతులిద్దరూ దుర్మరణం చెందారు.



ప్రమాదానికి గురైన కారు



మృతిచెందిన మహేష్‌రెడ్డి (అంతరచిత్రం పాతది)

ఇంటికి వెళ్తూ వైద్యుడు

భూత్పూర్ : పాలమూరు పట్టణంలోని రాజేంద్రనగర్‌కు చెందిన కొత్తకాపు మహేష్‌రెడ్డి (29) వనపర్తి జిల్లా ఖిల్లాఘనపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలల నుంచి ఒప్పంద వైద్యుడిగా పనిచేస్తున్నారు. స్నేహితులు మామిడి ప్రేమ్‌కుమార్, మర్రి రాజేష్, విష్ణువర్ధన్‌తో కలిసి ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకొని కారులో తిరిగి పాలమూరుకు వెళ్తున్నారు. భూత్పూర్ వంతెన పై నుంచి వచ్చి మునిరంగస్వామి దేవాలయం వద్ద యూ టర్న్ తీసుకునేందుకు యత్నిస్తూ ఎదురుగా సూచిక బోర్డును, తదనంతరం డివైడర్‌ను ఢీకొన్నారు. ఈ సంఘటనలో కారు నడుపుతున్న మహేష్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా స్నేహితులు మామిడి ప్రేమ్‌కుమార్, మర్రి రాజేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి తండ్రి కొత్తకాపు రాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



కర్ణాటక సరిహద్దులో వట్టి పోయిన భీమా నది

నట్టేట ముంచిన వరి

- 500 ఎకరాల్లో ఎండిన పంట
- వట్టిపోయిన భీమా
- ఆందోళనలో రైతులు

ఆరుగాలం కష్టించే రైతుకు ఆదిలోనే పెద్ద దెబ్బ తగిలింది.. నెల రోజుల కిందట వరకూ పారిన నీళ్లు చూసి చాలా మంది నారుమడులు పోసుకుని నాట్లు వేసుకున్నారు. ఒక కోటా ఎరువులు వేశాక నది ఒక్కసారిగా వట్టిపోయింది. దీంతో నాట్లు వేసుకున్న రైతులు ఆందోళనలో పడ్డారు. ఇప్పటి వరకూ 500 ఎకరాల్లో వరిపంట వేసుకున్న రైతులు నీరందక బెంబేలెత్తుతున్నారు.. భీమా నది కింద ఉన్న రైతుల దుస్థితి ఇది.

న్యూస్‌టుడే, కృష్ణా

రాష్ట్రంలో భీమా నది 7 కి.మీ పయనించి కృష్ణానదిలో సంగమిస్తుంది.. భీమా నది పక్కన సూకూరులింగంపల్లి, కుసుమర్తి, తంగడిగి గ్రామాల రైతులు ఉన్నారు. నదీతీరం మొత్తం దాదాపు 10 వేల ఎకరాలకు పైగా సాగు చేసుకుంటున్నట్లు అంచనా. ఏటా రెండు పంటలు పండిస్తారు. చాలా మంది రైతులు స్వయంగా నది నుంచి పైపులైన్‌లు వేసుకుని సాగు చేసుకుంటున్నారు. గతేడాది భీమా నది బాగా పారింది. దీంతో రైతులు సంతోషంతో రబీ సాగుకు సమాయత్తం అయ్యారు. తీరా నాట్లు వేసుకున్నాక ఒక్కసారిగా నీటి రాక నిలిచిపోయింది. దీంతో 500 ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది.. ప్రస్తుతం గోతుల్లో ఉన్న నీటి కోసం నది మధ్య వరకూ వెళ్లి నీళ్లు తోడుకుంటున్నా ఈ పంటకు నీరు సరిపోయే పరిస్థితి కానరావడం లేదు.

నీటి సరఫరా ఆగిపోయింది..

కర్ణాటక రాష్ట్రం భీమా నదిపై ఎక్కడికక్కడ రోడ్ కం బ్యారేజీలు నిర్మించిన విషయం తెలిసిందే. దీంతో దిగువకు చుక్క నీరు రావడం లేదు. కాగా గతేడాది నదిలో నీళ్లు పారుతున్న సమయంలో గేట్లు వేయకుండా వదిలేశారు. నీటి లభ్యత పూర్తిగా తగ్గిపోయాక గేట్లు వేయడంతో దిగువకు నీళ్లు రాకుండా ఆగిపోయాయి. నదిలో నీరు పారుతున్న సమయంలోనే గేట్లు బిగిస్తే లీకేజీ నీరు, జాలు నీరు దిగువకు వస్తాయి. భీమా నది తీరంలో పంట చివరి దశలో నీటి ఎద్దడి ఉండేదని ఈ సారి ముందే మొదలైందని రైతులు తెలిపారు. ఒక్కసారి గేట్లు ఎత్తి నీరు వదిలితే 5 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ప్రస్తుతం నారుమడులు చాలా మిగిలిపోయాయి. చాలా మంది రైతులు పొలాలు బీడు పెట్టుకున్నారు.



ఎండిపోతున్న వరి పైరు

30 ఎకరాలు ఎండిపోయే దశకు చేరింది..



నేను 30 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నా. నారుమడులు పోసుకుని నాట్లు వేసుకునే వరకూ నీళ్ల గురించి భయపడలేదు. వారం రోజుల నుంచి చుక్క నీరు రావడం లేదు. గోతుల్లో ఉన్న నీళ్లు అయిపోయాయి. నది మధ్య నుంచి మోటార్లు వేసుకొని తెచ్చుకుంటున్నాం. అవి కూడా సరిపోయే పరిస్థితి లేదు. నీళ్లు పారే సమయంలో వారు గేట్లు వేసి ఉంటే ఒక అంచనాకు వచ్చేవాళ్లం. నీటి రాక పూర్తిగా ఆగిపోయాక గూడూరు వద్ద గేట్లు వేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఒక కోటా ఎరువులు కూడా వేసుకున్నాం. ఏం చేయాలో తెలియడం లేదు. 15 ఏళ్లలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు.

- హన్మంతరాయ, తంగడిగి

ముందు జాగ్రత్త పడితేనే ప్రయోజనం..

నదీతీరంలో సాగు చేసుకుంటున్న రైతులు స్వయంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఎవరికి వారు పైపులైన్‌లు వేసుకుని సాగు చేసుకుంటున్నారు. నీటి లభ్యత అధికారుల కంటే వారికే ఎక్కువ తెలుస్తుంది. రబీలో రైతులు సాధ్యమైనంత మేరకే సాగు చేసుకోవడం మంచిది. ఏటా కృష్ణా నది తీరంలో ఈ పరిస్థితి ఎదురవుతూనే ఉంది. కృష్ణా, భీమా నదీతీర రైతులు ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలి. నష్టం కలగకుండా ముందు జాగ్రత్త పడితే మేలు.

- రాజీవ్‌రెడ్డి, తహశీల్దారు, కృష్ణా

బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నం

పాన్‌గల్, న్యూస్‌టుడే : పదకొండేళ్ల బాలికపై 60 వృద్ధుడు అత్యాచారయత్నం చేసిన సంఘటన మండలంలోని ఓ గ్రామంలో సోమవారం వెలుగు చూసింది. ఎస్సై సునీల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బోరెల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు మౌలాలి ఎనిమిదేళ్ల కిందట బతుకు దెరువు నిమిత్తం మండలంలోని గ్రామానికి వచ్చి స్థిరపడ్డాడు. కిరాణ కొట్టు నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం కిరాణం కొట్టుకు వచ్చిన బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. అదే సమయంలో బాలిక తల్లి అక్కడి వచ్చి, సంఘటనను చూశారు. దీనిపై సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామస్థులు ఆగ్రహానికి గురై నిందితుడు మౌలాలి నివాసం ఉంటున్న గుడిసెకు నిప్పంటించారు.

ఏఎస్‌పీ పరిశీలన : బాలికపై జరిగిన అత్యాచార యత్నం ఘటనపై వనపర్తి జిల్లా ఏఎస్‌పీ సురేందర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ స్థానికులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకొన్నారు. ఆయనతో పాటు వీపనగండ్ల ఎస్సై సాయిచంద్రప్రసాద్, హెచ్‌సీ నిరంజన్ ఉన్నారు.

TENTH
Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?



Writer:
K. Srinivasa Rao
Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ప్రతిభ

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

‘కిన్నెరసాని’ ఎవరి ఊహా ప్రేయసి ...?

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. ‘అందరూ ఒక్కటే’ అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి ‘మేము సైతం’ అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

‘భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి’

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - ‘చెరసాలల్ పృథుచంద్రశాలలెయగున్... ’ అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి ‘కోకిలస్వామి’ అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

‘ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము’

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని ‘మహాత్ముడి ఆస్థాన కవి’ అంటారు. ‘తెనుగులెంక’ (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి ‘రాష్ట్ర గానం’, ‘మహాత్మకథ’, ‘ధర్మజ్యోతి’ లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ ‘నిరుద్ధ భారతం’ రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

‘మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత’

అన్న జాషువా ‘బాపూజీ’, ‘నేతాజీ’ లాంటి ఖండ కావ్యాలే కాకుండా, ‘గబ్బిలం’ సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి ‘శివభారతం’, దుర్భాక రాజశేఖర శతావధాని ‘రాణా ప్రతాపసింహ’, విశ్వనాథ ‘ఝూన్సీలక్ష్మి’ ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. ‘జాతీయ గేయ కవిసార్వభౌమ’గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన ‘మాకొద్దీ తెల్లదొరతనము దేవా..’ అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన ‘స్వరాజ్యసోపానాలు’, ‘గాంధీ మహోదయం’, కొప్పరపు సుబ్బారావు రాసిన ‘రోషనార’, వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన ‘ప్రతాపరుద్రీయం’ లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ ‘గాంధీ దండకం’ రాస్తే మంగిపూడి ‘గాంధీ శతకం’ రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ ‘దేశభక్తి’ గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. ‘లిరికల్ పొయెట్రీ’ పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్‌స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. ‘భావ కవిత్వం’ అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి ‘అభావ కవిత్వం’ అంటే సముచితంగా ఉంటుందన్నారు. ‘వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే’ అన్నారు సి.నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి ‘ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు’ అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు ‘తృణ కంకణం’ కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన ‘అమలిన శృంగార సిద్ధాంతం’ ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి
నాయని సుబ్బారావు - వత్సల
అడవి బాపిరాజు - శశికళ
శివశంకరశాస్త్రి - హృదయేశ్వరి
విశ్వనాథ - కిన్నెరసాని

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను ‘ఆంధ్రా షెల్లీ’ అంటారు. ‘కృష్ణపక్షం’లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మి త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. ‘రేయి కడుపున చీకటి ఛాయవోలె’ అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం ‘అంధానుకరణ’ తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు ‘నేటికాలపు కవిత్వం’ అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం ‘పులుముడు కవిత్వం’గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. ‘కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము’ అని సినారె ప్రకటించారు.

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	‘ఆకులో ఆకునై పూవులో పూవునై .....’ ‘నవ్విపోదురుగాక నాకేటిసిగ్గు’ ‘నా మరణశయ్య పరచుకున్నాను నేనె’
నాయని సుబ్బారావు	‘దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను’
నండూరి సుబ్బారావు	‘గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు’
బసవరాజు అప్పారావు	‘కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే’
రాయప్రోలు సుబ్బారావు	‘సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ’
గురజాడ అప్పారావు	‘ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును’
విశ్వనాథ సత్యనారాయణ	‘జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా’

అభ్యాస ప్రశ్నలు

1. ‘చెరసాలల్ పృథు చంద్రశాలలె యగున్ ....’ అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. ‘మహాత్ముడి ఆస్థాన కవి’గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. ‘జాతీయ గేయ కవిసార్వభౌమ’ ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. ‘నిరుద్ధ భారతం’ రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. ‘కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి’ రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. ‘జాతీయోద్యమ కవిత్వం’పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి.ఎన్.రెడ్డి 4) ఆరుద్ర

8. ‘శ్రీగాంధి నామం మరువాం మరువాం ...’ అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. ‘అమలిన శృంగార సిద్ధాంతం’ అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. ‘శశికళ’ ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు

13. ‘గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....’ అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ

15. ‘నేటి కాలపు కవిత్వం’ రచించిందెవరు?
1) సి.ఆర్.రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.


శౌర్యదివస్ నిర్వహిస్తున్న నాయకులు

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య

కల్వకుర్తి, న్యూస్‌టుడే : బడుగు, బలహీన వర్గాల ప్రజలు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని అడుగులు వేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కానుగుల జంగయ్య అన్నారు. సోమవారం పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో శౌర్యదివస్‌ను నిర్వహించారు. మొదట బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేదీ మహారాష్ట్రలో బ్రాహ్మణ సైన్యాన్ని, పీష్వారాజుల నిరంకుశ పాలనను బీఎస్పీ సైన్యం అంతమొందించిన రోజు అని చెప్పారు. బడుగులంతా బీఎస్పీ ద్వారా రాజ్యాధికారం తీసుకురావడానికి సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చినా.. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు అధికారంలోకి రాక ముందు ఓ మాట, అందలం ఎక్కాక మరోమాట మాట్లాడుతూ వారి స్వొంత ప్రయోజనాలకే ప్రాధాన్య మిస్తూ ప్రజలకు తీరని ద్రోహం తలపెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు నేరటి మల్లేష్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో బీఎస్పీ తాలూక అధ్యక్షుడు వెంకటయ్య, బీసీ ఉపప్రణాళిక సాధన సమితి తాలూక అధ్యక్షుడు రాజేందర్, నాయకులు సదానందంగౌడు, ఆంజనేయులు, ప్రశాంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: పైపై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్స్లీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారాస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).


మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

జెమిని — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO — ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ

రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.



కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగిఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారిపోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపుపచ్చ రంగులో ఉన్న వందల కొద్ది నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

చెరకులో చెదపురుగులు

ముచ్చెలు నాటినప్పటి నుంచి చెరకులో అయిదారు కణుపులు ఏర్పడే వరకు చెదపురుగుల తాకిడి ఉంటుంది. సారవంతమైన నల్లరేగడి భూముల్లో ఈ చెదపురుగులు తక్కువగా ఉన్నప్పటికీ, తేలికపాటి ఇసుక, గరప నేలల్లో ఎక్కువగా ఉంటాయి. నీటి వనరులు తక్కువగ ఉండే భూముల్లో ఇవి ఎక్కువగా ఆశిస్తాయి. ఇవి భూమిలోని ముచ్చెలను కూడా తొలుస్తాయి. కనుక మొలకభాగం (కన్నులు) కూడా చెదపురుగులకు ఆహారమైపోతుంది. దాంతో సాళ్ళలో ఖాళీలు ఏర్పడుతాయి. ఈ విషయాన్ని గమనించడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికే చెదపురుగులే దీనికి కారణమని గ్రహించలేం. విత్తన లోపమని భ్రమపడతాం లేదా విత్తనం నేలలో ఎక్కువ లోతుకు పోయి ఉంటుందని భావిస్తాం. ముచ్చెలు నాటిన వారం రోజుల్లోపు మొలకలు కనిపించక పోతే, అక్కడ మట్టిని పెకిలించి చూడాలి. ముచ్చెలు డొల్లలుగా ఏర్పడి చెదపురుగులు కనిపిస్తాయి. అలా ఖాళీలు ఏర్పడిన చోట మళ్ళీ ముచ్చెలు నాటినప్పటికి ఉపయోగం ఉండదు. కాబట్టి చెరకు సాగుకు ముందుగానే చెదపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి.

నివారణ చర్యలు: 5 శాతం ఆల్డ్రిన్, 5 శాతం క్లోరిన్‌గానీ, 5 శాతం హెప్టాక్లోర్ గానీ, ఎకరాకు 10 కిలోలు చొప్పున విత్తడానికి ముందే సాళ్ళలో చల్లడం ద్వారా చెదలను సమర్థవంతంగా అరికట్టవచ్చు. సహజంగా 6-8 కణుపులు ఏర్పడినపుడు చెదపురుగులు పెరుగుతున్న గడలను ఆశించి నష్టపరుస్తాయి. ఆ దశలో వెంట వెంటనే నీరు పారించడం వల్ల చెదపురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. ఆ దశలో చెరకునకు నీటి అవసరం ఎక్కువ కాబట్టి ఎక్కువ నీరందించినా నష్టం ఉండదు.

– ఎ.నవీన్‌రెడ్డి, ఈనాడు వ్యవసాయ విభాగం

యువ జోరు.. పరుగుల హోరు

● సెమీస్‌కు చేరిన బీఆర్‌ఆర్ జడ్చర్ల జట్టు
● ఈనాడు-ఛాంపియన్ క్రికెట్ కప్-2017 టోర్నీ



తలపడుతున్న బీఆర్‌ఆర్- శ్రీవాణి వనపర్తి జట్లు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : నారాయణ విద్యాసంస్థల సహకారంతో నిర్వహిస్తున్న 'ఈసీసీ కప్ -2017' టోర్నీలోని మ్యాచ్‌లు తుది అంకానికి చేరాయి. ఇప్పటికే జూనియర్స్ విభాగంలో ప్రతిభ జూనియర్ కళాశాల (మ.నగర్), చైతన్య జూ.కళాశాల (మ.నగర్)లు ఫైనల్స్‌కు చేరాయి. సీనియర్స్ విభాగంలో ఫైనల్‌కు ఎస్వీడీసీ జట్టు చేరింది. మరో జట్టు రావాల్సి ఉంది. సోమవారం ఎండీసీఏ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల జడ్చర్ల జట్టు సెమీస్‌కు చేరింది. సోమవారం మూడు మ్యాచ్‌లు జరిగాయి. ఒక క్వార్టర్ ఫైనల్‌తోపాటు మరో రెండు లీగ్ మ్యాచ్‌లు జరిగాయి. బుధవారం టోర్నీలోని తుది పోరు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.

సెమీస్‌కు బీఆర్‌ఆర్ జట్టు : క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో డా.బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల (జడ్చర్ల) జట్టు శ్రీవాణి డిగ్రీ కళాశాల (వనపర్తి)పై 4 వికెట్లతో గెలుపొంది సెమీస్‌కు అర్హత సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన వనపర్తి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 53/7 పరుగులు చేసింది. అనంతరం బీఆర్‌ఆర్ జట్టు 8.2 ఓవర్లలో 57/6 పరుగులు చేసి విజయం సాధించింది. 3 వికెట్లు తీసి, 13 పరుగులు చేసిన ప్రవీణ్ (బీఆర్‌ఆర్)కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కింది.



ప్రవీణ్



సెమీస్‌కు చేరిన బీఆర్‌ఆర్ జడ్చర్ల జట్టు

పీహెచ్‌ఆర్‌ఎం గెలుపు : పీహెచ్‌ఆర్‌ఎం డిగ్రీ కళాశాల (మ.నగర్) జట్టు ఎస్వీడీసీ పీజీ కళాశాల (మ.నగర్)పై 11 పరుగుల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన పీహెచ్‌ఆర్‌ఎం జట్టు నిర్ణీత ఓవర్లలో 72/2 పరుగులు చేసింది. ఎస్వీడీసీ జట్టు నిర్ణీత ఓవర్లలో 61/7 పరుగులు చేసింది. 33 పరుగులు చేసిన మోతీలాల్‌కు (పీహెచ్‌ఆర్‌ఎం) మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించింది.



మోతీలాల్

సాహితి విజయం : సాహితి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల (కొల్లాపూర్) జట్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (వనపర్తి)పై 9 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన వనపర్తి జట్టు 7.1 ఓవర్లలో కేవలం 30 పరుగులకే కుప్పకూలింది. ఎవరూ రెండంకెల స్కోరు నమోదు చేయలేకపోయారు. అనంతరం సాహితి జట్టు 5.1 ఓవర్లలో 31/1 పరుగులు చేసి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. 4 వికెట్లు తీసిన వి.శ్రీను (సాహితి)కి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కింది.



వి.శ్రీను



సాహితీ, కొల్లాపూర్ - ప్రభుత్వ జూ.కళాశాల, వనపర్తి జట్ల మధ్య పోటీ

రేపటి మ్యాచ్‌లు..

● ఎస్వీడీసీ కళాశాల మ.నగర్ × 2వ తేదీ 2 గంటల మ్యాచ్ విజేతతో సీనియర్స్ ఫైనల్స్ 8 గంటలకు
● ప్రతిభ జూ.కళాశాల మ.నగర్ × చైతన్య జూ.కళాశాల మ.నగర్ జూనియర్స్ ఫైనల్స్ 10 గంటలకు

నేటి మ్యాచ్‌లు..

● చైతన్య డిగ్రీ కళాశాల అచ్చంపేట × ఆదర్శ డిగ్రీ, పీజీ కళాశాల మ.నగర్ 8 గంటలకు
● సాహితి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల కొల్లాపూర్ × మొదటి మ్యాచ్ విజేత 10 గంటలకు
● పీహెచ్‌ఆర్‌ఎం డిగ్రీ కళాశాల మ.నగర్ × రెండో మ్యాచ్ విజేత 12 గంటలకు
● బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల జడ్చర్ల × 3వ మ్యాచ్ విజేత 2గంటలకు

వైజాగ్‌లో మహిళల సౌరశక్తి కేంద్రం ఏర్పాటుకు కృషి

ఈనాడు కథనంతో పాలమూరుకు వచ్చిన విశ్రాంత ఉద్యోగి



సౌరదీపాల తయారీని పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

పాలమూరు, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల సౌరశక్తి కేంద్రం తరహాలో విశాఖ పట్టణంలో మహిళల కోసం కేంద్రం ఏర్పాటు చేయడానికి ఓ విశ్రాంత ఉద్యోగి ముందుకు వచ్చారు. గత నెల 28న 'ఈనాడు' దినపత్రికలోని 'వసుంధర' పేజీలో వచ్చిన 'దివ్యాంగుల వెలుగులివే' అనే కథనానికి స్పందించి ఆయన మహబూబ్‌నగర్‌కు వచ్చారు. విశాఖపట్టణానికి చెందిన పెండ్యాల వెంకటేశ్వర్లు దేవాదాయ శాఖలో పర్యవేక్షకులుగా పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుంచి రాధాకృష్ణ స్త్రీ సమాజం అనే సంస్థలో సలహాదారుడిగా పని చేస్తున్నారు. ఈ సంస్థ 1935 సంవత్సరం నుంచి పని చేస్తోంది. ఇందులో పలువురు మహిళలు వివిధ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. 'ఈనాడు-వసుంధర'లో ప్రచురితమైన కథనాన్ని చదివి, తమ ప్రాంతంలో కూడా ఇలాంటి సౌరశక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావించారు. మహబూబ్‌నగర్‌కు చేరుకున్న ఆయన 'ఈనాడు' ప్రాంతీయ కార్యాలయానికి వచ్చి దివ్యాంగుల సౌరశక్తి కేంద్రం వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డీఆర్‌డీఏ-ఐకేపీ డీపీఎం నాగమల్లికతో సమావేశమైన ఆయన మూడు గంటల పాటు అన్ని రకాల అంశాలపై చర్చించారు. డీఆర్‌డీఏలో ఉన్న దివ్యాంగుల సౌరశక్తి కేంద్రాన్ని సందర్శించారు. దివ్యాంగులు తయారు చేస్తున్న సౌరశక్తి దీపాలను ఆయన పరిశీలించి వారి పనితీరును ప్రశంసించారు. తమ రాష్ట్రంలో కూడా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, అక్కడి నుంచి కొంతమంది మహిళలను తీసుకువచ్చి ఇక్కడ శిక్షణ ఇప్పిస్తానని పేర్కొన్నారు. తెలుగుపై పట్టుకోసం 'తెలుగు వెలుగు' పుస్తకాన్ని దివ్యాంగులతో చదివించమని సూచించిన ఆయన, ఏడాది పాటు తెప్పించమని రూ.240లు డీపీఎం నాగమల్లికకు అందించారు. ఏడు సౌరశక్తి దీపాలను రూ.3,800లు చెల్లించి కొనుగోలు చేశారు. అంతకంటే ముందు కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను కలిసిన ఆయన దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా కేంద్రం ఏర్పాటు చేసినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి బీఎస్‌ఎన్‌ఎల్ సిమ్ మెగా మేళా

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఈ నెల 2 నుంచి 6 వరకు బీఎస్‌ఎన్‌ఎల్ ఉచిత సిమ్ మెగా మేళా నిర్వహించనున్నట్లు ఆ శాఖ పీజీఎం దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సౌకర్యాన్ని ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో సుమారు 40 కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు. కేవలం తమ ఆధార్‌కార్డు నంబరు ద్వారా వినియోగదారులు సిమ్ కార్డును పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. అలాగే వినియోగదారుల నిమిత్తం ప్లాన్-153 కొత్త పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ చరవాణి సంఖ్యకు ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

6, 7 తేదీల్లో ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఈ నెల 6, 7 తేదీల్లో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు ఉంటాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాసులు వెల్లడించారు. సోమవారం మహబూబ్‌నగర్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి చైతన్యం కోసం ఈ శిక్షణ తరగతులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మాదిగలంతా ఓ రాజకీయశక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో జిల్లా నుంచి ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జంబులయ్య, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, రమేశ్, రవి, వెంకటయ్య, రాజు, యాదయ్య, కుమార్ పాల్గొన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు

పీయూ జట్టు పయనం



ఎంపికైన క్రీడాకారులతో పీయూ ఆచార్యులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఈ నెల నాలుగు నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయ జట్టు సోమవారం పయనం అయింది. క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.జైపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కుమారస్వామి, డీన్ పవన్‌కుమార్, డైరెక్టర్ కిషోర్, ఫిజికల్ డైరెక్టర్ బాల్‌రాజ్‌లు కిట్‌లను అందజేశారు. విద్యార్థులు క్రికెట్‌లో రాణించి విశ్వవిద్యాలయానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణతో విద్యార్థులు అందరు మెలగాలని సూచించారు. జట్టుకు మేనేజర్, కోచ్‌గా మధుకుమార్ వ్యవహరిస్తారని వారు తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు : పాలమూరు విశ్వవిద్యాలయ జట్టులో మహేశ్‌బాబు, సాయికుమార్‌యాదవ్, రంగస్వామి, రుషేంద్ర, అర్జున్‌కుమార్, రాకేశ్‌యాదవ్, మోతీలాల్, భానుప్రకాశ్, యూనూస్, రాహుల్, శ్రీకాంత్, షహేద్‌జిలానీ, శివాజీ, శరత్‌కుమార్, అరవింద్, మధులను ఎంపిక చేశారు.




భక్తులతో కిటకిటలాడుతున్న బుద్దారం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణ.. ఆలయం వద్ద టెంకాయలు కొడుతున్న భక్తులు

అందాల బుద్దారం..
ఆనంద మందారం

● కొత్త సంవత్సరం వేళ.. కిటకిటలాడిన ఆలయం
● చెక్‌డ్యామ్ వద్ద సందడేసందడి

కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామం వివిధ ప్రాంతాల ప్రజల ఆనందాలకు వేదికైంది. బుద్దారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంతోపాటు ఆలయ సమీపంలోని చెక్‌డ్యామ్ వద్దకు సోమవారం వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన ప్రజలు చేరి సందడి చేశారు. నూతన సంవత్సర వేళ అంతా మంచే జరగాలంటూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆంజనేయస్వామి ఆలయ ఆవరణ కిటకిటలాడింది. ఆలయ సమీపంలోని జలపాతం వద్ద యువకులు, విద్యార్థులు, చిన్నారులు కేరింతలు కొడుతూ ఆటలాడారు. జలపాతం ఎదురుగా సెల్ఫీ దిగడానికి విద్యార్థులు, యువకులు, చిన్నారులు ఉత్సాహం చూపారు.

– చిత్రాలు : మల్లేశ్, నాగర్‌కర్నూలు



తిను బండారాల కొనుగోలు



చెక్‌డ్యామ్ ముందర సెల్ఫీ దిగడానికి చిన్నారులు, విద్యార్థుల ఉత్సాహం



ఆలయ సమీపంలో విద్యార్థుల కేరింతలు

తిరుపతిరావు నివేదికపై
ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి



మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే : ప్రైవేటు పాఠశాలల్లో ఏడాదికి 10 శాతం మేర విద్యా రుసుంను పెంచుకోవచ్చని ఇచ్చిన తిరుపతిరావు నివేదికపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు తలకంటి మహిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలోని వల్లభ్‌నగర్ పాఠశాలలో సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులపై ప్రతి ఏటా పుస్తకాలు, రాత పుస్తకాలు, బ్యాడ్జీలు, టై, డ్రస్‌లు వంటి వాటికి 15 నుంచి 20 శాతం మేర ఫీజులు అధికమవుతున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో డొనేషన్లు, అడ్మిషన్లు వంటి రుసుములను వసూలు చేయరాదని ఉన్నా యథేచ్ఛగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు విద్యావ్యవస్థలో ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన ఫీజుల ఏర్పాటుపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహారాష్ట్రలో రెండేళ్లకోసారి ఫీజు పెంపుదల ఉంటుందని.. మన రాష్ట్రంలో మూడేళ్లకోసారి పెంచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజులో ఉపాధ్యాయుల వేతనాలు ఇతర అభివృద్ధి పనులు తదితర వాటికి జీవో 91 ప్రకారం ఏయే వాటికి ఎంతెంత శాతం మేర కేటాయించాలో పేర్కొన్నారని.. తిరుపతిరావు నివేదికలో అలాంటివేవీ లేవని వివరించారు. వసూలు చేస్తున్న ఫీజులో సమగ్ర నివేదిక ఉండాలని వివరించారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యశేఖర్‌రెడ్డి, శేఖర్ రావు, రమేషాచారి, గసర్లు, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోండి



బాలల సదనంలో కేక్‌ను కోస్తున్న శంకరాచారి

పాలమూరు, న్యూస్‌టుడే : సమయాన్ని సద్వినియోగం చేసుకుంటేనే జీవితంలో ఎదుగుతామని మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి శంకరాచారి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద ఉన్న ఐసీడీఎస్ బాలల సదనంలో అనాథ చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. కేక్ కోసి చిన్నారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేపటి తరానికి మార్గదర్శకులు మీరేనని, అందువల్ల ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని జ్ఞాన సముపార్జనకు కృషి చేయాలన్నారు. మీలో అనేకమంది ప్రతిభావంతులు ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లో సమయాన్ని వృథా చేయొద్దన్నారు. ఏ ఆధారం లేని వారికి ప్రభుత్వమే అండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సుజాత, పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ యంత్రాల ఏర్పాటు

● మెరుగుపడనున్న వైద్యసేవలు



పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు, సిబ్బందిలో జవాబుదారీతనం పెంచేందుకు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసి పీహెచ్‌సీల్లో సీసీ కెమెరాలు, బయో మెట్రిక్ యంత్రాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతోంది. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేస్తోంది. ఒకటి, రెండురోజుల్లో ఇవి పనిచేయడం ప్రారంభమవుతాయని అధికారులు చెప్పారు.

– న్యూస్‌టుడే, పెబ్బేరు

చాలా ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం వహించడం, సమయ పాలన పాటించకపోవడం, రోగుల నుంచి డబ్బులు వసూలు చేయడం లాంటివి చేస్తున్న విషయాన్ని గమనించిన ప్రభుత్వం వీరిని చక్కదిద్దేందుకు సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ యంత్రాల ఏర్పాటే సరైందని గుర్తించి అటు వైపు అడుగులు వేస్తుంది. ఇప్పటికే పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో వీటిని అమర్చగా.. తాజాగా మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా అమరుస్తున్నారు. వీటితో వైద్యులు, సిబ్బంది డమ్మి కొట్టే అవకాశాలు తగ్గుతాయి. అంతేగాక గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, వచ్చే రోగులకు రక్షణ లేకుండా ఉండేది. కొన్ని సార్లు అసుపత్రులపై దాడులు చేసి సామగ్రిని ధ్వంసం చేసిన సంఘటనలూ ఉన్నాయి. కొన్ని అసుపత్రుల్లో చోరీలు కూడా జరిగాయి. అయితే దొంగలను పట్టుకునేందుకు ఎలాంటి ఆధారాలు లేకపోవటంతో ఏం చేయలేకపోయేవారు. వీటిన్నింటిని దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేస్తోంది. సిబ్బంది పనితీరులో కూడా మార్పు వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావించి వీటిని ఏర్పాటు చేస్తుంది.

జిల్లాలోని 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు : జిల్లాలోని 14 మండలాల్లో ఉన్న 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వీటిని జనవరి మొదటి వారం నుంచి పనిచేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు సీసీ కెమెరాలు, ఒక బయోమెట్రిక్ యంత్రం ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని పెబ్బేరు, కొత్తకోట, పెద్దమందడి, ఖిల్లా గణపురం, గోపాల్‌పేట, వనపర్తి, వీపనగండ్ల, పాన్‌గల్, ఆత్మకూర్, శ్రీరంగాపురం, మదనాపురం, అమరచింత తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు.



ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరా



ఉత్తమ సేవలందించేందుకే.. : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయో మెట్రిక్ యంత్రాల ఏర్పాటుతో వైద్యుల పనితీరు మెరుగుపడుతుంది. వైద్యులు, సిబ్బంది ఆలస్యంగా వస్తే తెలిసిపోతుంది. ఇంతకుముందు విధులకు రాకున్నా మరుసరి రోజు వచ్చి హాజరు వేసుకునే వారు. ఇప్పుడు ఆ అవకాశం ఉండదు. రోజు అసుపత్రికి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్తున్నారో తెలుస్తుంది. దాడులు, దొంగతనాలు జరిగితే ఇట్టే తెలిసిపోతుంది. వీటి ఏర్పాటుతో రోగులకు నాణ్యమైన వైద్యం అందుతుంది.

– శ్రీనివాసులు, జిల్లా వైద్యాధికారి, వనపర్తి

వచ్చే నెలలో సగర సంఘం ఎన్నికలు

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : సగర (ఉప్పర) వర్గీయుల్లో ఐక్యత తీసుకవచ్చేందుకు కృషి చేయనున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డి.ప్రేమ్‌సాగర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఏనుగొండలోని సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. పలు అంశాలను చర్చించారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయరంగాల్లో సగర వర్గీయులు ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పిలుపునిచ్చారు. జిల్లాల విభజన నేపథ్యంలో వచ్చే ఫిబ్రవరి 18న సంఘం జిల్లా ఎన్నికలను నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బస్వరాజు, కృష్ణ, శ్రీనివాసులు, హన్మంతు, నారాయణ, గోపాల్, సత్యన్న, రమేశ్, ప్రతాప్, చెన్నకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కేంద్ర, రాష్ట్ర పథకాల పరిధి కార్మికుల జిల్లా సదస్సు

పాలమూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై ఈ నెల 3న జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుష్, ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, సర్వశిక్ష అభియాన్, వీవోఏలు, ఉపాధి హామీ తదతర రంగాల్లో పని చేస్తున్న కార్మికులంతా హాజరు కావాలన్నారు.

మక్తల్

గాలికుంటు టీకాలు వేయించండి

కృష్ణా, న్యూస్‌టుడే : మాగనూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నుంచి గాలికుంటు టీకాలు వేస్తున్నట్లు పశువైద్య సహాయ అధికారి యశోద తెలిపారు. శీతాకాలంలో పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడే అవకాశం ఉందని రైతులు ముందస్తుగా టీకాలు వేయించాలని సూచించారు. మంగళవారం కొత్త పల్లి పంచాయతీ తాళంకేరి, గురురావు లింగంపల్లి గ్రామాల్లో పశువులకు సిబ్బంది టీకాలు వేయడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు.

జయంతి ఎక్స్‌ప్రెస్ నిలపాలి

కృష్ణా, న్యూస్‌టుడే : కన్యాకుమారి నుంచి ముంబై వెళ్లే జయంతి ఎక్స్‌ప్రెస్‌ను కృష్ణాలో నిలుపుదల చేయాలని కృష్ణా గ్రామ అఖిల పక్ష నాయకులు అమర్‌దీక్షిత్, సురేష్, జయప్రకాశ్, ఆంజనేయులు, శంకరప్ప కోరారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ మధ్యాహ్నం 3 గంటలకు వచ్చే ఈ రైలుకు కృష్ణాలో హాల్ట్ లేదు. మధ్యాహ్నం 12 తర్వాత ముంబైకి వెళ్లే రైళ్లు లేవు. అనంతరం వచ్చే జయంతి కృష్ణాలో ఆగకుండా వెళ్లి కర్ణాటకలోని లింగేరిలో గంటకు పైగా ఆగుతుంది. అందువల్ల కృష్ణాలో నిలిపితే సమయం కలిసి వస్తుందని తెలిపారు. అలాగే కృష్ణాలో వాటరింగ్ చేస్తుండటంతో అన్ని రైళ్లు ఆగుతున్నాయి. సూపర్, జయంతి ఎక్స్‌ప్రెస్‌లను కూడా నిలిపితే చాలా ప్రయోజనం ఉంటుందని వివరించారు. గుంతకల్ డివిజన్ కేంద్రంలోని రైల్వే అధికారులకు వివరించినట్లు తెలిపారు.

ఉపాధిలో స్త్రీశక్తి

- శ్రమశక్తి సంఘాల్లో అతివలకు పెద్దపీట
- 20 నుంచి 40 మందితో ఏర్పాటు
- మేట్ల ఎంపికలో 50శాతం తప్పనిసరి

న్యూస్‌టుడే, మక్తల్ గ్రామీణం

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు గ్రామంలో పని కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఉపాధి పథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. పనికి వెళ్లని శ్రమశక్తి సంఘాలను ఇతర సంఘాల్లో కలిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆయా సంఘాల్లో 50శాతం మహిళలను తీసుకోనున్నారు. ఒక్కో శ్రమశక్తి సంఘంలో 20నుంచి 40మంది సభ్యులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడంతో అధికారులు శ్రమశక్తి సంఘాల్లో మార్పులు చేయనున్నారు.

ఉపాధి పథకంలో ఇప్పటి వరకు ఒక్కో శ్రమశక్తి సంఘంలో 10 మంది నుంచి 20 మంది వరకు మాత్రమే ఉన్నారు. దీనికి తోడు ఒకే కుటుంబానికి చెందిన వారు వేర్వేరు సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారు ప్రస్తుతం మార్పులు చేసి ఏర్పాటు చేస్తున్న ఒక్కో శ్రమశక్తి



మక్తల్ : ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

సంఘంలో కనిష్ఠంగా 20, గరిష్ఠంగా నలభై మందిని సభ్యులుగా చేర్చనున్నారు. ఒకే కుటుంబానికి చెందిన వారు ఒకే సంఘంలో ఉండేలా వీలు కల్పించారు. దీంతో సంఘాల సంఖ్య తగ్గే అవకాశం ఉంది.

మేట్లుగానూ వారికే అవకాశం : శ్రమశక్తి సంఘాల్లో గతంలో మేట్లుగా ఉన్నవారిని కాకుండా చదువుకున్న వారిని కొత్తగా మేట్లుగా నియమించనున్నారు. గ్రామంలోని శ్రమశక్తి సంఘాల్లో 50శాతం సంఘాలకు మహిళలను మేట్లుగా నియమించాలని నిర్ణయించారు. సంఘంలో ఎస్సీ, ఎస్టీ సభ్యులు ఎక్కువగా ఉంటే ఆ సంఘానికి అదే వర్గానికి చెందిన వ్యక్తిని మేటీగా నియమిస్తారు.

నియోజకవర్గ పరిస్థితి : నియోజకవర్గంలోని మక్తల్, ఆత్మకూర్, ఊట్కూర్, నర్వ, మాగనూరు మండలాల్లో 3527 శ్రమశక్తి సంఘాలు ఉండగా వాటిలో 36672 మంది సభ్యులు ఉన్నారు.

ప్రక్రియ ముగింపునకు వచ్చింది..

ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా శ్రమశక్తి సంఘాల ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కో సంఘంలో 20నుంచి 40 మంది వరకు సభ్యులు ఉండేలా చూస్తున్నాం. సంఘాల ఏర్పాటు ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. సంఘాల బలోపేతానికి చర్యలు చేపట్టడంతోపాటు మహిళలకు ప్రాధాన్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- మాధవరెడ్డి, ఏపీవో మక్తల్

విగ్రహావిష్కరణ వాయిదా

నర్వ, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో 3న జరగనున్న సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఎన్నికల్ కోడ్ కారణంగా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ప్రత్యేకాధికారి పావని తెలిపారు. సోమవారం కస్తూర్బా సిబ్బంది జిల్లా కలెక్టర్‌ను కలిసి విగ్రహావిష్కరణ కార్యక్రమం, ఎన్నికల కోడ్ ఉన్న విషయాలను వివరించినట్లు చెప్పారు. సంక్రాంతి పండుగ అనంతరం ప్రతిష్ఠ చేయనున్నట్లు పేర్కొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

మక్తల్, న్యూస్‌టుడే : పంచలింగాల్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంకటయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ విగ్రహాలను ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతిష్ఠిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రయ్య, గురునాథ్‌రెడ్డి, జయన్నగౌడ్, సర్పంచి బుడ్డమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు జె.శ్రీను, నర్సిములు, అర్జున్‌రాజు, హన్మంతు, కురుమన్న, గోవర్ధన్, అనంతమ్మ, పద్మమ్మ పాల్గొన్నారు.

ఉపఎన్నికకు నామినేషన్ దాఖలు

నర్వ, న్యూస్‌టుడే : కన్మనూరు గ్రామ ఎంపీటీసీ ఉప ఎన్నికకు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ పరిధిలోని గాజులయతండాకు చెందిన స్వతంత్ర అభ్యర్థి చిలుకమ్మ తన మద్దతుదారులతో కలిసి రెండు సెట్ల నామినేషన్ల పత్రాలను ఈవోపీఆర్డీ పాండుకు అందజేశారు. సమర్పించిన ధ్రువపత్రాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియకు మంగళవారం చివరిరోజు కావడంతో పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు బీఫాంను మధ్యాహ్నం లోగా అందజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అభ్యర్థి మద్దతుదారులు సత్తునాయక్, రాంసింగ్‌నాయక్, వెంకట్‌నాయక్, మంగ్యానాయక్ పలువురు పాల్గొన్నారు.

ఉద్యమానికి ఊపిరిపోద్దాం

అమరచింత, న్యూస్‌టుడే : ఉద్యోగాలకు కొట్లాడుదాం.. ఉద్యమాలకు ఊపిరిపోద్దామని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రఘు అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నిధులు, నియామకాల పేరుతో ఏర్పడిన రాష్ట్రంలో నిరుద్యోగులకు నియామకాలు లేవన్నారు. ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి పోలీసు ఉద్యోగాల నియామకం ప్రభుత్వం చేస్తుందన్నారు. కదిలే కాలానికి వెలుగునిద్దామని ఆయన పిలుపు నిచ్చారు. నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కుతుబ్‌ద్దీన్, వెంకటేష్, కిరణ్, నిస్సార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

కేంద్రం సొమ్ముతో కేసీఆర్ ప్రచారం : భాజపా

అమరచింత, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నారని భాజపా సీనియర్ నేత నాగూరావు నామాజీ ఆరోపించారు. సోమవారం అమరచింత మండల కేంద్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ పాలనలో గ్రామీణ ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించడానికి రూ.వేల కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమం కోసం తక్కువ ప్రీమియంతో బీమా పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించాలని స్వచ్ఛభారత్ సంకల్పంతో నిధులు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం వినియోగించడం విఫలం అవుతుందన్నారు. చేనేత, బీడీ కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రచారం చేయకుండా సొంత పథకాలను ప్రచారం చేసుకుంటున్నట్లు విమర్శించారు. సమావేశంలో భాజపా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణంగౌడ్, జిల్లా నాయకులు రమేష్, సత్యానారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువు కట్టపై సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామానికి చెందిన యుగంధర్‌గౌడ్‌కు(34) గాయాలయ్యాయి. ఆత్మకూరు పట్టణం నుంచి యుగంధర్‌గౌడ్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా చెరువు కట్టపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. గాయపడిన యుగంధర్‌గౌడ్‌ను ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. స్థానిక ఎస్ఐ సీహెచ్ రాజు ఘటనా స్థలాన్ని సందర్శించి, గాయపడిన యుగంధర్‌గౌడ్ నుంచి వివరాలను నమోదు చేశారు.



గాయపడిన యుగంధర్‌గౌడ్

రవాణా భారం తగ్గించేందుకే కేంద్రాలు

నర్వ, న్యూస్‌టుడే : రైతులకు రవాణా భారం తగ్గించేందుకే గ్రామస్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు కాదని సొసైటీ ఛైర్మన్ చుక్కలింగారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నర్వతో పాటు మిగిలిన గ్రామాల్లోనూ కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను జడ్చర్ల ఆక్వా సంస్థకు చేరవేశామని అమ్మకాలు చేసుకున్న రైతులకు త్వరలోనే డబ్బును బ్యాంకు ఖాతాలో జమచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా గ్రామాల్లోని రైతులకు అందజేసిన గన్నీ బస్తాల్లో కందులు నింపుకుని కేంద్రానికి తెప్పించేందుకు సిబ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మక్తల్ మార్కెట్ ఛైర్మన్ నర్సింహాగౌడ్ సూచించిన మేరకు నియమ నిబంధనలు పాటిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా టోకెన్లు అందజేసి కొనుగోలు జరిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

రైతు సంక్షేమానికి కృషి

అమరచింత, న్యూస్‌టుడే : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ హెచ్‌బి.రాజేందర్‌సింగ్ అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని ఆయన వ్యవసాయ పొలం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఆయన మాట్లాడారు. విద్యుత్తు కష్టాలు తీర్చడానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. మూడున్నర ఏళ్ల పాలనలో రైతులకు 24 గంటల విద్యుత్తు ఇచ్చి దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉందన్నారు. కార్యక్రమంలో రైతులు రాజు, కుర్మన్న, రాములు, మణ్యం, సుజేందర్‌బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి పెంపొందించాలి

మక్తల్, న్యూస్‌టుడే : మక్తల్ దయానంద్ విద్యామందిర్ ఉన్నత పాఠశాల కాలమానిని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. దయానంద్ విద్యామందిర్‌లో విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తారన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఈ పాఠశాల ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ నిజాం పాషా, భాజపా నేత కొండయ్య, జడ్పీటీసీ వి.శ్రీహరి, ప్రధానాచార్యులు కర్నిస్వామి, లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ డాక్టర్ శ్రీరామ్, వివిధ పాఠశాలల అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న నేతలు

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

మక్తల్, న్యూస్‌టుడే : పట్టణంలోని షిర్డీ సాయి ఆలయం వద్ద గణేష్‌స్వామి, రవికుమార్‌స్వామిల ఆధ్వర్యంలో సోమవారం పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు అశోక్, అనిల్‌గురుస్వామి షిర్డీ సాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వి.శ్రీహరి, తెదేపా నాయకులు చంద్రకాంత్‌గౌడ్, అయ్యప్పస్వాములు శ్రీధరగౌడ్, విజయ్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

శబరియాత్రకు అయ్యప్పలు

ఊట్కూరు : మండల కేంద్రంలోని పాతపేట ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో దీక్షలు చేపట్టిన మాలధారణ అయ్యప్ప స్వాములు సోమవారం శబరియాత్రకు బయలు దేరారు. ఈ సందర్భంగా గురుస్వాములు భగవంతు, రఘువీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి , శబరియాత్ర కోసం ఇరుముళ్లు కట్టారు. గురుస్వాములు భగవంతు, శ్రీనివాస్, అనిల్, రాము ఆధ్వర్యంలో మూడు వాహనాల్లో 24 మంది మాలధారణ స్వాములు శబరియాత్ర బయలు దేరారు. ఈ నేపథ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జక్లేర్(మక్తల్‌గ్రామీణం) : మండలంలోని జక్లేర్‌లో మంగళవారం మహాపడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు తెలిపారు. ఈ మహాపడిపూజ కార్యక్రమానికి వివిధ మండలాలకు చెందిన అయ్యప్ప భక్తులు వస్తున్నట్లు చెప్పారు.

రేపు అయ్యప్పస్వామి పడిపూజ

అమరచింత : మండల కేంద్రం హరిహార క్షేత్రంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గురు స్వాములు మాకం నర్సింహులు, లచ్చన్న గౌడ్, రవికాంత్, భాస్కర్, కమలాకర్‌గౌడ్, శ్రీనువాసులు, నర్సింహులుగౌడ్ తెలిపారు. ఉదయం పట్టణ వీధుల్లో పల్లకి సేవ, ఉదయం 10 గంటలకు కలశ పూజ, అభిషేకం, కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఏడాదిగా ఎదురుచూపులే!



మండలంలోని యాంకి గ్రామ శివారులో నిర్మించిన వంతెన నిర్మాణానికి రూ.1.69 కోట్లు వ్యయం చేసినా వృథాగానే మారింది. ఏడాది కిందట ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో నర్వ నుంచి అమరచింతకు వెళ్లే ప్రధాన రోడ్డుపై యాంకి చెరువు అలుగు వద్ద వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. ఆర్నెల్ల వ్యవధిలోనే పనులు పూర్తిచేసినప్పటికీ ఇరువైపులా వాహనాలు ప్రయాణించేందుకు ఎత్తుగా మట్టికట్టల పనులు చేపట్టలేదు. పైగా వంతెనకు ఒకపక్క వ్యవసాయ పట్టాపొలం ఉండటంతో పొలాన్ని ఇచ్చేందుకు రైతులు ఒప్పుకోవడం లేదు. కనీసం ముందుచూపు లేకుండా వంతెన నిర్మాణ పనులను చేపట్టిన అధికారులు ఏడాది కాలంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదు.

- న్యూస్‌టుడే, నర్వ

మక్తల్					
తహసీల్దారు కార్యాలయం: 08503-283223	పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం: 283183	భీమా ప్రాజెక్టు భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్: 284682	భీమా ప్రాజెక్టు ఈఈ: 284325	కో-ఆపరేటివ్ బ్యాంక్: 283217	ప్రభుత్వ ఆసుపత్రి : 284175
ఎంపీడీఓ: 283134 పోలీస్ స్టేషన్: 283133	అవినీతి నిరోధక శాఖ: 9440446143		వ్యవసాయ మార్కెట్: 283143	సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం: 283315	విద్యుత్ ఏడీఈ: 283433

మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై కేసు నమోదు

మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే : మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా వాహనాలు తనిఖీలు నిర్వహించగా మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసులు నమోదు అయినట్లు ఎస్సై తెలిపారు. వాహన నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

మక్తల్

నూతన సంవత్సర జోష్



నర్వ : కస్తూర్బాలో కేక్ కోసి సంబరాల్లో విద్యార్థినులు

కొల్లూరు(ఊట్కూరు), న్యూస్‌టుడే : మండలంలోని చిన్నపొర్ల, పులిమామిడి , వల్లంపల్లి, పగిడిమారి తదితర గ్రామాల్లో యువకులు అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు కేకులు కోసి సంబరాలు జరుపుకున్నారు. పలువురు యువకులు డీజేలు ఏర్పాటు చేసుకుని నృత్యం చేస్తూ కేరింతలు కొట్టారు. మండలంలోని కొల్లూరు, పెద్దపొర్ల, బిజ్వార్, ఊట్కూరు మండలకేంద్రంలోని చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా చర్చిల్లో పాదర్‌లు హాజరై బైబిల్‌లోని ప్రవచనాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో కొల్లూరు సర్పంచి సరోజ సమృద్ధి, డేవిడ్, దయాకర్, జనార్దన్, సత్య, బాల్‌రాజు పాల్గొన్నారు.

పులిమామిడి(ఊట్కూరు) : మండలంలోని పులిమామిడి కస్తుర్భా గాంధీ గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి కాటం లక్ష్మీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్వ : మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల విద్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని కేక్‌కోసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యం కోసం ఇష్టపడి చదవాలని ప్రత్యేకాధికారి పావని సూచించారు. అనంతరం నృత్య పోటీలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీఆర్టీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మక్తల్ గ్రామీణం : నూతన సంవత్సర వేడుకలను మండంలోని కర్ని, మంథన్‌గోడ్, అనుగొండ, జక్లేర్, చిట్యాల, మాద్వార్, గుడిగండ్ల గ్రామాలతోపాటు అన్ని గ్రామాల్లో కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేక్‌లు కోసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పోలీసుల గస్తీ

ఆత్మకూరు : ఆత్మకూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆత్మకూర్ పట్టణలో జాతర మైదానంతో పాటు నేతాజీనగర్, బీసీ కాలనీ, వాల్మీకినగర్, విద్యానగర్, వినాయకనగర్, ఎస్సీ కాలనీల్లో యువకులు, విద్యార్థులు తాత్కాలిక వేదికలను ఏర్పాటు చేసుకొని కేక్‌లు కోయడంతో పాటు మిఠాయిలను పంపిణీ చేస్తూ సంబరాల్లో మునిగితేలారు. పట్టణంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సాయంత్రం నుంచే ఎస్ఐ సీహెచ్ రాజు నేతృత్వంలో సిబ్బంది పట్టణంలోని అన్ని వీధుల్లో గస్తీ నిర్వహిస్తూ యువకులను కట్టడి చేశారు.



ఆత్మకూర్‌లో నృత్యం చేస్తున్న యువకులు

అమరచింత : అమరచింత మండల కేంద్రంలో నూతన సంవత్సరం వేడుకలు ప్రజలు ఘనంగా సంతోషంగా నిర్వహించుకున్నారు. యువత, పెద్దలు గ్రామ శివారులోని పంట పొలాల్లో మద్యరాత్రి కెక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. శివ చౌడేశ్వరి, వెంకటేశ్వర స్వామి, మార్కండేయ, శివలయాల్లో ప్రత్యేక పూజలకు భక్తులు తరలివచ్చారు. ముస్లిం మైనారిటీ సోదరులు రాజావళి, మహబూబ్ సుబాని దర్గా, పెద్ద పీర్ల మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేశారు.

నేడు పామిరెడ్డిపల్లె గ్రామసభ

అమరచింత, న్యూస్‌టుడే : మండలంలోని పామిరెడ్డిపల్లెలో మంగళవారం ఉదయం 9 గంటలకు పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి కార్యదర్శి కృష్ణయ్య తెలిపారు. సర్పంచి మార్క సరోజ వెంకటయ్య అధ్యక్షతన జరిగే సమావేశంలో గ్రామాభివృద్ధి పనులు కొత్తగా చేపట్టాల్సిన పనులపై ప్రజలు చర్చించాలని కోరారు.

● కొంకలవానిపల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచి మాసన్న అధ్యక్షతన గ్రామసభ ఉదయం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

4న అమరచింతలో..

అమరచింత : పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభ సర్పంచి పురం వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 10.30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కె.కృష్ణయ్య తెలిపారు. పంచాయతీ వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు గ్రామ పరిధిలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. పంచాయతీ ఆదాయ ఖర్చులతో పాటు నూతనంగా చేపట్టాల్సిన పనులపై చర్చించాలని పేర్కొన్నారు.

నేడు నీలగిరి స్వామి జయంతి వేడుకలు

మక్తల్, న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్రం రాయచూరు సాయిమఠం స్వామి శ్రీశ్రీ మఠ మారయ్యస్వామి 150వ జయంతిని మక్తల్ నల్లజానమ్మ ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి నీలగిరి సాయిమఠం అధిపతి సుగురయ్యస్వామి ముఖ్య అతిథిగా పాల్గొంటారని భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

పెద్దజట్రం(ఊట్కూరు), న్యూస్‌టుడే : పెద్దజట్రం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు చోట్ల రహదారులపై మురుగు పారుతోందని, ఇళ్ల మధ్యలో మురుగునీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు సమస్యతో రోగాలు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

జిల్లా ఉపాధ్యక్షుడికి అభినందన

మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే : వీఆర్వోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సి.నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం మహబుబ్‌నగర్‌లో జరిగిన సమావేశంలో వీఆర్వోల జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మక్తల్ మండలం మాద్వార్ గ్రామానికి చెందిన వీఆర్వో నారాయణ ఎన్నికపై ఆ సంఘం మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో నాయకులు కృష్ణారెడ్డి, మున్వర్‌అలి, వీఆర్వోలు పాల్గొన్నారు.

మురుగుతో ఇబ్బందులు

బిజ్వార్(ఊట్కూరు), న్యూస్‌టుడే : మండలంలోని బిజ్వార్‌లోని ఎస్సీ కాలనీలో కాల్వల వ్యవస్థ సరిగా లేక రహదారిపై మురుగు నీరు పారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో మురుగు రహదారులపై పారుతోందని , దీంతో వ్యాధుల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.



బిజ్వార్‌లో రహదారిపై పారుతున్న మురుగు

రహదారి పనులు చేపట్టండి

పెద్దపొర్ల(ఊట్కూరు) : మండలంలోని పెద్దపొర్ల గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయమై అధ్వానంగా మారింది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతుల కోసం ఆందోళన చేపట్టినా ఇంత వరకు మరమ్మతులు చేపట్టడం లేదని ఆరోపించారు.

పంచాయతీ భవనం ప్రారంభించండి

చిన్నపొర్ల(ఊట్కూరు) : మండలంలోని చిన్నపొర్ల పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ప్రస్తుతం ఉన్న భవనంలో పశువైద్యశాలను నిర్వహించడంతో సభలు, సమావేశాల సమయంలో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు.

ఏసు ప్రభువు చూపిన సన్మార్గంలో జీవించాలి

అమరచింత, న్యూస్‌టుడే : ఏసు ప్రభువు చూపిన సన్మార్గంలో జీవించాలని ఎంబీ కర్మెల్ సంఘం చర్చి పాస్టర్ హ్యాపిపాల్ అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని ఎంబీ కర్మెల్ సంఘం చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా కేకు కోసి ఏసు ప్రభువును స్మరిస్తూ గీతాలను ఆలపించారు. ద్వేషంతో సాధించలేనిది ప్రేమతో మాత్రమే సాధిస్తామన్నారు. ఎంబీ కర్మెల్ సంఘం చర్చి పెద్దలు లెమియన్‌రాజు, ఎస్పీ రత్నం, లూథర్, తిమ్మోతి యువజన సంఘం పెద్దలు పాల్గొన్నారు.

● మండల పరిధిలోని సింగంపేట చర్చిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి చింతమ్మ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కుర్మన్న, హెచ్‌ఎం బాలస్వామి పాల్గొన్నారు. నందిమల్ల, మస్తీపూర్, చంద్రఘడ్ చర్చిలో ప్రార్థనలు చేశారు.

కిక్కిరిసిన ఆలయాలు



మక్తల్ : మల్లికార్జునస్వామి ఆలయం వద్ద ఇలా..



ఆత్మకూరు : సాయి ఆలయంలో బారులు తీరిన భక్తులు



సాయిబాబా విగ్రహానికి బంగారు కిరీటాన్ని అలంకరించిన దృశ్యం

ఆత్మకూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర మొదటి రోజును పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలోని షిర్డీ సాయి ఆలయాన్ని సందర్శించేందుకు ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఏటా నూతన సంవత్సర మొదటి రోజు ఈ ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే ఆనవాయితీ కొనసాగుతున్న నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆలయంలో దర్శన వేళలను సడలించి తెల్లవారు జాము నుంచి రాత్రి కాకడ హారతి వరకు షిరిడీసాయి దర్శించేందుకు భక్తులకు అవకాశం కల్పించారు. తెల్లవారు జాము నుంచే ఆలయంలో భక్తుల సందడి ప్రారంభమయింది. మధ్యాహ్నం ఆలయంతో పాటు, ఆలయ ప్రాంగణంలో పూర్తిగా భక్తులతో కిక్కిరిసింది. దర్శనానికి మూడు గంటల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆలయం ముందున్న ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ పెరిగిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నూతన సంవత్సర ప్రారంభోత్సవ నేపథ్యంలో షిరిడీసాయి విగ్రహానికి బంగారు కిరీటాన్ని అలంకరించారు. మాజీ ఎమ్మెల్యే, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి మధ్యాహ్నం ఆలయాన్ని సందర్శించారు. జూర్యాల గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆలయంలో భక్తులను నియంత్రించారు.

మక్తల్ : నూతన సంవత్సరం సందర్భంగా మక్తల్ పట్టణంలో సోమవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పడమటి ఆంజనేయస్వామి, మల్లికార్జునస్వామి, నల్లజానమ్మ, కుంబేశ్వర ఆలయం వద్ద భక్తుల దర్శనానికి ఉదయం 6 గంటల నుంచి భక్తులు బారులు తీరారు.

వనపర్తి

తెరపై ఈనాడు

శ్రీరామ : హలో
శ్రీనివాస : ఎంసీఏ
శ్రీ వేంకటేశ్వర : ఒక్కక్షణం
శ్రీరంగ : 2 కంట్రీస్

- న్యూస్‌టుడే వనపర్తి పట్టణం



కోడిపందెం శిబిరంపై పోలీసుల దాడులు

కాశీంనగర్(వనపర్తి గ్రామీణం) : కాశీంనగర్ శివారు అటవీ ప్రాంతంలో కాశీంనగర్, పరిసర గ్రామాలకు చెందిన కొందరు కోడిపందెం ఆడుతున్నారు. విశ్వసనీయ సమాచారంతో రూరల్ పోలీసులు దాడిచేసి కోడిపందెం ఆడుతున్న ఆరుగురిని పట్టుకోగా మరికొందరు తప్పించుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 7 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మశ్చందర్‌రెడ్డి తెలిపారు.

దశాబ్దమైనా.. దరిచేరని పరిష్కారం

- పీజీ కేంద్రానికి కరవైన సొంత భవనం
- జిల్లాకేంద్రమై ఏడాది దాటినా చర్యలు శూన్యం



తరగతులు నిర్వహిస్తున్న పురుషుల డిగ్రీ కళాశాల..

న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

వనపర్తిలో అకాడమిక్ కన్సల్టెన్సీ విధానంలోనే పోస్టు గ్రాడ్యుయేషన్ చదువులు కొనసాగుతున్నాయి. దశాబ్ద కాలంగా ఈ ప్రాంతంలో కన్సల్టెన్సీ విధానంలోనే విద్యాభ్యాసం కొనసాగుతున్నా ప్రజాప్రతినిధులుగానీ, అధికారులుగానీ పట్టించుకోవటం లేదు. పీజీ కేంద్రానికి సొంత భవనం కూడా లేదు. ఇక్కడ పీజీ చదవాలంటే సొంత డబ్బు వెచ్చించాల్సిందే. సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో పీజీ కేంద్రం మంజూరు కావటంతో విద్యార్థులు తమ చదువులకు అవసరమయ్యే డబ్బును వారే చెల్లించాల్సి వస్తోంది. ఉపకార వేతనాలు పొందే విద్యార్థులు మినహా మిగతా విద్యార్థులంతా డబ్బు చెల్లించి చదువుకోవాల్సిందే. ఈ కేంద్రంలో కొన్ని కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. శాశ్వత అధ్యాపకులు లేరు. విద్యా రుసుం ప్రభుత్వమే భరించేలా కోర్సుల కొనసాగింపు, సొంత భవనం, వసతి గృహం ఏర్పాటు చేస్తే మెరుగైన విద్య విద్యార్థులకు అందే అవకాశం ఉంది.

దశాబ్ద కాలంగా.. : వనపర్తిలో 2008-09 విద్యా సంవత్సరంలో పీజీ చదువులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పరంగా ఉపకార వేతనాలు పొందే విద్యార్థులకు విద్యా రుసుం చెల్లింపులో కొంత వెసులుబాటు కల్పించినా ఈ అవకాశం లేని విద్యార్థులకు ఆర్థిక భారం తప్పడం లేదు. ఒక్కో విద్యార్థి ఏడాదికి రూ.20 వేల చొప్పున రెండేళ్ల పీజీ కోర్సు చదువుకు రూ.40 వేలు చెల్లించాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత చదువులను కొనసాగించడానికి ఆర్థిక భారం ఎదురవుతోంది.

డిగ్రీ కళాశాలలోనే తరగతులు.. : పీజీ కేంద్రానికి దశాబ్దకాలంగా సొంత భవనం సమకూరడం లేదు. 2009లోనే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పట్లో భవన నిర్మాణం, ఇతర వసతుల కోసం రూ.4.50 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో ఉన్న అయిదెకరాల స్థలాన్ని కేటాయించారు. మంజూరైన నిధులతో సకాలంలో భవన నిర్మాణానికి పూనుకోకపోవటంతో ఆ నిధులు కాస్తా వెనక్కి వెళ్లాయని కళాశాల సిబ్బంది తెలిపారు. అధ్యాపకులను సైతం శాశ్వత ప్రాతిపదికన నియమించ లేదు. పాలమూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అకాడమిక్ కన్సల్టెన్సీ విధానంలో నియమించి విద్యాభ్యాసాన్ని నెట్టుకొస్తున్నారు.



సొంత భవన నిర్మాణానికి ఏర్పాటు చేసిన శిలాఫలకం

అరకొరగానే కోర్సులే.. : కేంద్రంలో అన్ని పీజీ కోర్సులను ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం ఇక్కడ ఎమ్మెస్సీ వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రం, ఎంఏ ఆంగ్లం కోర్సులు మాత్రమే ఉన్నాయి. ప్రధానంగా తెలుగు, గణితం, ఎంఏ తదితర కోర్సులను ఏర్పాటు చేయలేదు. ఇక్కడ వంతుల (షిఫ్టు) విధానంలో తరగతులు నిర్వహిస్తుండటంతో ఒకే పూట తరగతులు కొనసాగించాల్సి వస్తోంది. దీంతో సకాలంలో సిలబస్ పూర్తి కావటం లేదన్న విమర్శలూ ఉన్నాయి.



సమస్యలు తలెత్తకుండా చూస్తున్నాం : పీజీ కేంద్రంలో అన్ని వసతుల కల్పనకు ఉన్నతాధికారులు, విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లాం. భవన నిర్మాణానికి అవసరమయ్యే స్థలాన్ని కళాశాల ఆవరణలో కేటాయించాం. విద్యార్థుల చదువులకు ఎలాంటి విఘాతం కలగకుండా చూస్తున్నాం. డిగ్రీ కళాశాలలోని వసతులనే వినియోగిస్తూ చదువులు నెట్టుకొస్తున్నాం.

- డా. జి.రఘున్నాథరెడ్డి, ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు

ముళ్లపొదలు తొలగించాలి

తాడిపర్తి(గోపాల్‌పేట), న్యూస్‌టుడే : మండల పరిధిలోని తాడిపర్తి నుంచి మున్ననూరుకు వెళ్లే రహదారిపై తాడిపర్తి శివారులో ఉన్న మలుపు వద్ద ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



తాడిపర్తి - మున్ననూరు రహదారిపై ప్రమాదకర మలుపు వద్ద పెరిగిన ముళ్లపొదలు

వనపర్తి : వనపర్తి నుంచి కొత్తకోటకు వెళ్లే రహదారిలో కేడీఆర్ నగర్ కాలనీకి వెళ్లే మూలమలుపు వద్ద ముళపొదలు ఏపుగా పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు సమీపంలోకి వచ్చే వరకు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించి ఇబ్బందులు తీర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన సాయి-11

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాలకృష్ణయ్య స్మారక క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో సోమవారం పృథ్వీ-11 జట్టుపై సాయి-11 జట్టు విజయం సాధించింది. ఉదయం టాస్ గెలిచి బ్యాటింగు ఎంచుకున్న సాయి-11 జట్టు 20 ఓవర్లలో 148 పరుగులు చేసింది. 149 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పృథ్వీ 11 జట్టు 20 ఓవర్లలో 120 పరుగులు చేసి ఆలవుట్ అయింది.



మైదానంలో పృథ్వీ, సాయి జట్లు

ఖాతాదారుల సహకారంతోనే ముందుకు

వనపర్తి, న్యూస్‌టుడే : గతేడాది భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ) ప్రధాన శాఖ రూ.5 కోట్ల లాభాలను అర్జించినట్లు ప్రధాన మేనేజర్ భద్రు తెలిపారు. సోమవారం బ్యాంకు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఖాతాదారులతో కలిసి కేక్ కోశారు. ఖాతాదారుల సహకారంతోనే బ్యాంకు లాభాల బాటలో నడుస్తోందని.. ఈ సంవత్సరం కూడా రూ.8 కోట్ల లాభాలు ఆర్జించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఎస్‌బీఐ అన్నివిధాలా ఖాతాదారులకు సేవలందిస్తోందని, రుణాలతో పాటు డిపాజిట్లు, గృహ, వాహన, వ్యక్తిగత రుణాలను ఇస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు శాఖ సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐలో కేకు కోస్తున్న మేనేజరు భద్రు

కేసు నమోదు

పెబ్బేరు, న్యూస్‌టుడే : ఎంపీటీసీ సభ్యుడు శివశంకర్‌గౌడ్‌పై ఆదివారం రాత్రి దాడిచేసి తీవ్రంగా గాయపర్చిన మండల కేంద్రానికి చెందిన మహేష్‌తో పాటు అతని అనుచరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ చెప్పారు.

● మండల పరిధిలోని సూగూరుకు చెందిన ఉదయభాస్కర్‌రావు(37) ఇంటి వద్ద ఆకస్మికంగా మృతిచెందటంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ చెప్పారు.

మహిళల భద్రతలో ప్రభుత్వం విఫలం

పెబ్బేరు, న్యూస్‌టుడే : మహిళలకు భద్రత కల్పించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని చైతన్య మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత విమర్శించారు. కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న దళిత మహిళా ప్రొఫెసర్ సుజాతపై అంతర్జాలం, వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో అశ్లీల పదజాలంలో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. సోమవారం సుజాతపై దాడిని నిరసిస్తూ స్థానిక సుభాష్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. నిందితులను అరెస్టు చేసి శిక్షించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల వెంకటయ్య, ఎరుకల సంఘం నాయకుడు బాల్‌రాం, బీఎస్పీ మండలాధ్యక్షుడు రాంబాబు, ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, ధరమ్మ, రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైతన్య మహిళా సంఘం కార్యదర్శి

మూలకు చేరిన చెత్తరిక్షాలు

వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే : వనపర్తి పురపాలికలో చెత్త సేకరించే రిక్షాల నిర్వహణ పక్కనబెట్టటంతో పట్టణంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది. గతంలో వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను తరలించేందుకు రిక్షాలు, పలు ప్రధాన కూడళ్లు, కాలనీల్లో చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చెత్త రిక్షాల నిర్వహణను గాలికొదిలేయడం, కుండీలను తొలగించటంతో చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారు. దీంతో పలు ప్రధాన రహదారులు, ఖాళీ స్థలాలు, ఉద్యాన స్థలాల్లో చెత్తా చెదారం పేరుకుపోయింది. దీంతో పట్టణంలో పారిశుద్ధ్యం లోపిస్తోంది. అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలకు శ్రీకారం చుట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.



నాగవరం వెళ్లే ప్రధాన రహదారి ఇలా..

రహదారి నిర్మించండి

వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాకేంద్రాన్ని ఆనుకొని వెలిసిన నాగవరం శివారు నూతన కాలనీకి రహదారి లేకపోవటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక సీవీరామన్ కళాశాల వెనుక నుంచి కాలనీ దగ్గర కావటంతో అక్కడి నుంచే పట్టణానికి రాకపోకలు కొనసాగిస్తుంటారు. రహదారి నిర్మాణానికి అటు పురపాలిక అధికారులుగానీ, ఇటు మండల అధికారులుగానీ పట్టించుకోకపోవటం లేదు. సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



చీర కట్టు.. వరహాలను తరిమి కొట్టు

దర్పణం

ఆరుగాలం కష్టించి సాగు చేసుకున్న పంట అడవి పందుల బెడదతో పాడవుతుందని రైతులు నిత్యం బెంబేలెత్తుతున్నారు. పంటను కాపాడుకునేందుకు రాత్రనకా.. పగలనకా కష్టపడుతున్నారు. మండల పరిధిలోని శాపూర్ శివారులో ఓ రైతు చేతికొచ్చిన వేరుశనగ పంటను కాపాడుకునేందుకు ఇలా పంట చుట్టూ చీరలతో కంచెను తయారు చేసుకున్నారు. దీనిని 'న్యూస్‌టుడే' తన కెమెరాలో బంధించింది.

- న్యూస్‌టుడే, ఖిల్లాగణపురం

వనపర్తి టౌన్

పోలీస్ స్టేషన్ : 232333 (100)	ఫైర్ స్టేషన్: 101 అంబులెన్స్: 108	విద్యుత్ ఎంక్వైరీ: 232104	గ్యాస్ ఏజెన్సీ: 232235	ఎండీఓ కార్యాలయం: 232043	మహిళల వేధింపుల ఫిర్యాదు: 1091
ప్రభుత్వ ఆసుపత్రి: 232113	అవినీతి నిరోధక శాఖ: 9440446143	నీటి పంపిణీ: 232044	తహశిల్దార్ కార్యాలయం: 232046	అవినీతి నిరోధక శాఖ: 9440446143	

వనపర్తి

రైతు సంక్షేమానికి కృషి

అమరచింత, న్యూస్‌టుడే : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ హెచ్‌బి.రాజేందర్‌సింగ్ అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని ఆయన వ్యవసాయ పొలం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఆయన మాట్లాడారు. విద్యుత్తు కష్టాలు తీర్చడానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. మూడున్నర ఏళ్ల పాలనలో రైతులకు 24 గంటల విద్యుత్తు ఇచ్చి దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉందన్నారు.




వనపర్తిలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ


వనపర్తి గ్రామీణం : చిన్నారులకు బోధన సామగ్రి అందజేస్తున్న అయ్యప్ప దీక్షాపరులు


గోపాల్‌పేట : బుద్దారం ఆలయం ఎదుట కోలాటాలు వేస్తున్న మహిళా భక్తులు

హుషారుగా నూతన సంవత్సర వేడుకలు

వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాకేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం సాయంత్రం నుంచే పట్టణంలో రద్దీ కనిపించింది. రహదారుల పక్కన, బేకరీల వద్ద ఏర్పాటు చేసిన కేకులు కొనుగోలు చేసేందుకు యువకులు పెద్దఎత్తున తరలివచ్చారు. మహిళలు రంగవల్లులు వేసేందుకు రంగులు కొనుగోలు చేశారు. అర్ధరాత్రి దాకా రహదారులపై యువత కేరింతలు కొడుతూ కనిపించారు. సోమవారం ఉదయం మహిళలు తమ ఇళ్లవద్ద నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ రంగవల్లులతో తీర్చిదిద్దారు. ప్రజలు పట్టణంలోని పలు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి.

వనపర్తి గ్రామీణం : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలు, యువకులు, చిన్నారులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిట్యాల శివారు చేయూత అనాథ ఆశ్రమంలో నిర్వహించిన వేడుకల్లో వనపర్తికి చెందిన అయ్యప్ప దీక్షాపరుడు కేవీ మధు శిష్యబృందం అయ్యప్ప చిత్రపటం వద్ద పూజలు చేసి విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వామి నరేందర్, పలువురు అయ్యప్ప దీక్షాపరులు, ఆశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లా గణపురం : ముగ్గుకు రంగులు వేస్తున్న చిన్నారులు

కస్తూర్బా విద్యాలయంలో..

చెలిమిల్ల(పెబ్బేరు) : మండల పరిధిలని చెలిమిల్ల శివారులో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు సభ్యురాలు అక్కమ్మ కేక్ కోసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే అయిదు మంది బాలికలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి పద్మ, కరాటే మాస్టర్ విజయ్, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఆలయాలు..

శ్రీరంగాపురం : నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల ఆలయాలకు సోమవారం భక్తులు అధికసంఖ్యలో తరలిరావటంతో కిటకిటలాడాయి. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీరంగాపురం రంగనాయకస్వామి ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

గోపాల్‌పేట : నూతన సంవత్సరానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. డిసెంబరు 31 అర్ధరాత్రి 2018కి స్వాగతం పలుకుతూ ప్రజలు చాలాచోట్ల కేకులు కోసి వేడుకలు జరుపుకొన్నారు. సోమవారం ప్రజలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని కుటుంబ సమేతంగా ఆలయాలను దర్శించుకున్నారు. బుద్దారం గండి ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. మహిళా భక్తులు ఆలయ ఆవరణలో కోలాటాలు వేశారు. గోపాల్‌పేట కోదండ రామస్వామి దేవాలయంలో కూడా భక్తులు అధికసంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

ఖిల్లాగణపురం : మండలవ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి రాత్రి 2017కు వీడ్కోలు, 2018కు స్వాగత వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఆదివారం అర్ధరాత్రి సరిగ్గా 12 గంటలకు కేకులు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అలాగే యువకులు ద్విచక్ర వాహనాలపై హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొడుతూ వీధుల్లో తిరిగారు. సోమవారం ఉదయం మహిళలు, యువతులు తమ తమ ఇళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేసుకొని సంబరపడ్డారు.

రహదారి నడుమ స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు వెళ్లే ప్రధాన రహదరిపై విద్యుత్తు స్తంభం రహదారి నడుమ నిరుపయోగంగా ప్రమాదకరంగా మారింది. గతంలో ఓ వాహనం తగిలి ఈ స్తంభం వంగి పోయింది. ప్రధాన రహదారి కావటంతో నిత్యం రద్దీగా ఉంటోంది. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు.


ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభం

ముఖ్యమంత్రిని కలిసిన నిరంజన్‌రెడ్డి


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కలిశారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

ఉద్యమానికి ఊపిరిపోద్దాం

అమరచింత, న్యూస్‌టుడే : ఉద్యోగాలకు కొట్లాడుదాం.. ఉద్యమాలకు ఊపిరిపోద్దామని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రఘు అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నిధులు, నియామకాల పేరుతో ఏర్పడిన రాష్ట్రంలో నిరుద్యోగులకు నియామకాలు లేవన్నారు. ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి పోలీసు ఉద్యోగాల నియామకం ప్రభుత్వం చేస్తుందన్నారు. కదిలే కాలానికి వెలుగునిద్దామని ఆయన పిలుపు నిచ్చారు. నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కుతుబ్‌ద్దీన్, వెంకటేష్, కిరణ్, నిస్సార్ ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

కేంద్రం సొమ్ముతో కేసీఆర్ ప్రచారం : భాజపా

అమరచింత, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నారని భాజపా సీనియర్ నేత నాగూరావు నామాజీ ఆరోపించారు. సోమవారం అమరచింత మండల కేంద్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ పాలనలో గ్రామీణ ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించడానికి రూ.వేల కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమం కోసం తక్కువ ప్రీమియంతో బీమా పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించాలని స్వచ్ఛభారత్ సంకల్పంతో నిధులు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం వినియోగించడం విఫలం అవుతుందన్నారు. చేనేత, బీడీ కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రచారం చేయకుండా సొంత పథకాలను ప్రచారం చేసుకుంటున్నట్లు విమర్శించారు. సమావేశంలో భాజపా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణంగౌడ్, జిల్లా నాయకులు రమేష్, సత్యనారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

రాజపేట(వనపర్తి గ్రామీణం), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి సోమవారం నుంచి నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో రాజపేట శివారు వ్యవసాయబోరు వద్ద, ఉపకేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకర్‌నాయక్, వనపర్తి పురపాలిక అధ్యక్షుడు రమేష్‌గౌడ్, కౌన్సిలర్ గట్టుయాదవ్, ఎంపీటీసీ సభ్యుడు శ్రీను, వ్యవసాయ మార్కెట్‌యార్డు అధ్యక్షుడు రవికుమార్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తియాదవ్, మాజీ జడ్పీటీసీ వెంకట్రావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.


పెబ్బేరు : మాట్లాడుతున్న మార్కెట్ ఛైర్మన్ బుచ్చారెడ్డి

రైతు బాంధవుడు కేసీఆర్..

పెబ్బేరు : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడని మార్కెట్ ఛైర్మన్ బుచ్చారెడ్డి, వైస్ ఛైర్మన్ విశ్వరూపం అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ రైతు పొలంలో వీరు మాట్లాడారు. గత పాలకులు రోజుకు కనీసం 7 గంటలు కూడా నాణ్యమైన విద్యుత్తు ఇవ్వలేని స్థితిలో ఉండగా దీనిని అధిగమించి నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తున్న రైతు పక్షపాతి అని ముఖ్యమంత్రి మరోసారి నిరూపించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు శంకర్‌నాయుడు, ముస్తాక్, విశ్వరూపం, గౌడనాయక్, రామన్‌గౌడ్, రాము, గోపాల్, శాంతన్న, వెంకటయ్య, షేకిరెడ్డి, పాపన్న, రాజు, సిద్ధు, రాములు, బీచుపల్లి, కొండారెడ్డి, వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఆత్మకూరు పరమేశ్వరస్వామి చెరువు కట్టపై సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామానికి చెందిన యుగంధర్‌గౌడ్‌కు(34) గాయలయ్యాయి. ఆత్మకూరు పట్టణం నుంచి యుగంధర్‌గౌడ్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా చెరువు కట్టపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. గాయపడిన యుగంధర్‌గౌడ్‌ను ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. స్థానిక ఎస్ఐ సీహెచ్ రాజు ఘటనా స్థలాన్ని సందర్శించి, గాయపడిన యుగంధర్‌గౌడ్ నుంచి వివరాలను నమోదు చేశారు.

మెట్రో రైలు చోదకురాలికి సన్మానం

పెబ్బేరు, న్యూస్‌టుడే : హైదరాబాద్ మెట్రో రైలు చోదకురాలు వెన్నెలను సోమవారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పట్టణ వీరశైవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుశీల, సంఘం నాయకులు ఉమామహేశ్వర్, శ్రీశైలం, ఆనంద్, గట్టు సురేష్, బాల్‌లింగం, నాగమల్లయ్య, శంకర్లింగం, రాజ్‌కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరశైవ సంఘం నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు.


వెన్నెలను సన్మానిస్తున్న వీరశైవ సంఘం సభ్యులు

104 వైద్య సేవలు

గోపాల్‌పేట, న్యూస్‌టుడే : మండల పరిధిలోని బుద్దారం, లక్ష్మీతండాలో మంగళవారం 104 వాహనం ద్వారా వైద్యసేవలు అందిస్తామని సిబ్బంది తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.